www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 85 ఆదివారం, ఆగస్టు 09, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



# ప్రశ్నలతో ఆగొద్దు.. పరిష్కారాలు చూపండి

**యువత సామర్థ్యాలపై పూర్తి నమ్మకం ఉంది**

**వారి ఆలోచనలు, నిర్ణయాలే వికసిత్ భారత్‌కు దిశానిర్దేశం : ప్రధాని మోడీ**

**ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు**

**న్యూఢిల్లీ,ఆగస్టు 08 :** దేశ యువత సమస్యలను గుర్తించి ప్రశ్నించడం మాత్రమే కాకుండా, వాటికి పరిష్కారాలను కనుగొనే దిశగా ఆలోచించాలని ప్రధాని మోడీ సూచించారు. యువత సామర్థ్యాలపై తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ..పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఇప్పుడు అడుగుపెడుతున్న ప్రపంచం వేగంగా మారుతోందని చెప్పారు. సాంకేతికతతో పాటు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. రాబోయే 20--30 ఏండ్లలో ప్రపంచంలో ఎలాంటి మార్పులు మిగతా2లో...

# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

**సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు**

**రైతులు ఆరుతడి పంటలనే వేయాలి**

**సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి**




**నల్గొండ ఆగస్టు 08 :** ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని మిగతా2లో...

# ప్రాజెక్టుల భూసేకరణకు రూ. 5వేల కోట్లు

**అటవీ, పర్యావరణ అనుమతులపై నిర్లక్ష్యం వద్దు**

**మిడ్ మానేర్ ఎడమ కాలువ పనుల పునః ప్రారంభం : నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**



**హైదరాబాద్, ఆగస్టు 08 :** సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావసం కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. నిధుల కొరత కారణంగా సాగునీటి పనులు ఆగొద్దని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీర్.అంబేడ్కర్ సచివాల యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, డి. శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయనీ, మిగిలిన రూ.3 వేల కోట్లు ప్రాధాన్యతా క్రమంలో మిగతా2లో...

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

- తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు
- నీటి వాటాల విషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది
- నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి
- మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2లో

**హైదరాబాద్,ఆగస్టు 08 :** క్షుద్రపూజలు అని చెప్పి క్షుద్ర రాజకీయాలు చేస్తున్నది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లం. తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వాళ్లం. క్షుద్ర రాజకీయాలు చేయవలసిన అవసరం మిగతా2లో...

# డిలిమిటేషన్‌పై తమిళనాట ఆసక్తికర సన్నివేశం

**సిఎం విజయ్ నేతృత్వంలో అఖిలపక్ష ఎంపిల భేటీ**

**ఉన్న ఎంపి సీట్లను అలాగే కొనసాగించాలని డిమాండ్**




**చెన్నై,ఆగస్టు 08 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న 'డీలిమిటేషన్' ప్రక్రియపై తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాష్ట్ర రాజకీయ ప్రాతినిధ్యం తగ్గకుండా అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శనివారం చెన్నైలోని కలైవానర్ అరంగంలో తమిళనాడు ఎంపీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అయితే, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలతో పాటు పీఎంకే, డీఎండీకే ఈ భేటీని బహిష్కరించడం చర్చనీయాంశమైంది. పార్టీ రాజకీయాలకు అతీతంగా తమిళనాడు హక్కుల పరిరక్షణెలి లక్ష్యంగా కాంగ్రెస్, విసికె, సిపిఐ సిపిఎం, ఎండిఎంకె, ఐయూఎంఎల్ పార్టీలకు చెందిన దాదాపు 21 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఈ భేటీలో మిగతా2లో...



# నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,ఆగస్టు 08 :** హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు ఆగస్టు 9, 10 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. లాల్ దర్వాజా, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు వెల్లడించారు. లాల్ దర్వాజా బోనాల మిగతా2లో...

# నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

- సరూర్ నరగ్ ఘటన ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే
- రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ హామీ మోసానికి నిదర్శనం
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్టు 08 :** హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను ప్రభుత్వం అవమానించిందంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకింత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్ అయ్యిందంటూ ఫైర్ అయ్యారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక మిగతా2లో...

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

**15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం**



2లో

# ప్రశ్నలతో ఆగొద్దు..పరిష్కారాలు చూపండి

(మొదటి పేజీ తరువాయి)

వస్తాయో ముందుగానే చెప్పడం సాధ్యం కాదని చెప్పారు. అందువల్ల యువతలో ఎప్పుడూ నేర్చుకోవాలనే ఆసక్తి ఉండా లన్నారు. జీవితాంతం విద్యార్థులుగా కొనసాగాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త విషయాలను నేర్చుకునేవారే విజయాన్ని అందుకుంటారని తెలిపారు.**సమస్యలను చూసి భయపడొద్దు** జీవితంలో వచ్చే సమస్యలను చూసి భయపడాల్సిన అవసరం లేదని, పెద్ద సవాళ్లను చిన్న చిన్న భాగాలుగా విభజించి వాటికి పరిష్కారాలను అన్వేషించాలని మోడీ సూచించారు. కొత్త ఆలోచనలు, వినూత్న పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఉంటే సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవచ్చునన్నారు. ప్రతి తరానికీ దేశం పట్ల బాధ్యత ఉంటుందని మోడీ వివరించారు. రాబోయే 30--35 ఏండ్లలో యువత తీసుకునే నిర్ణయాలు, చేపట్టే కార్యక్రమాలే వికసిత్ భారత్ దిశను ప్రభావితం చేస్తాయని అన్నారు. తాము తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎంతవరకు ఉపయోగపడుతుందో యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల కోసం తాము ఏమి చేయగలమనే ప్రశ్నను ప్రతి యువకుడు తనకు తాను వేసుకోవాలని మోడీ సూచించారు.

**విద్యార్థులకు స్వర్ణ పతకాలు ప్రదానం**

స్నాతకోత్సవంలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను మోడీ ప్రదానం చేశారు. పురస్కారాలు అందుకున్నవారిలో మహిళల సంఖ్య తక్కువగా ఉండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. మరింత మంది మహిళలు ఈ స్థాయిలో ప్రతిభ చూపాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఐఐటీ ఢిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రం 'పరం ప్రజ్ఞ'ను ప్రధాని ప్రారంభించారు.

# డిలిమిటేషన్‌పై తమిళనాట ఆసక్తికర సన్నివేశం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 వద్దే ఉంచాలని ఈ సందర్భంగా ఎంపీలు డిమాండ్ చేశారు. తమిళనాడుకు ప్రస్తుతం ఉన్న 39 లోక్‌సభ స్థానాల కేటాయింపులో ఎలాంటి మార్పులు చేయకూడదని స్పష్టం చేశారు. దశాబ్దాలుగా తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేశాయని ఎంపీలు గుర్తుచేశారు. ఇప్పుడు కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్యను పెంచితే, జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకు లబ్ది చేకూరి, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్యం తీవ్రంగా తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు పాత్రను పార్లమెంట్‌లో తగ్గించే ఏ డీలిమిటేషన్ సూత్రాన్నైనా తీవ్రంగా నిరసిస్తామని, లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచితే అది ప్రభావవంతమైన పార్లమెంట్ కాబోదని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం పేర్కొన్నారు. తమిళనాడును ఇన్నేళ్లు పాలించిన డీఎంకే, అన్నాడీఎంకేలు రాష్ట్ర హక్కుల కోసం నిర్వహిస్తున్న భేటీకి రాకపోవడం విచారకరమని, వారికి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమని కాంగ్రెస్ ఎంపీలు ప్రవీణ్ చక్రవర్తి, విష్ణు ప్రసాద్ విమర్శించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన 57 మంది ఎంపీలలో 36 మంది ఈ భేటీకి దూరంగా ఉండటం, విజయ్ ప్రభుత్వానికి స్పష్టమైన ఎజెండా లేదంటూ డీఎంకే ఆరోపించడం.. తమిళనాడు రాజకీయ సమీకరణాలను మరింత ఆసక్తికరంగా మార్చాయి.

# ప్రాజెక్టుల భూసేకరణకు రూ. 5వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేస్తామని చెప్పారు. నిధుల కొరత కారణంగా చివరి దశలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు కూడా నిలిచిపోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను అత్యంత ప్రాధాన్య అంశాలుగా తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రాజెక్టుల వారీగా ఎన్ని నిధులు అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలనీ, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయవద్దని సూచించారు. నాలుగున్నరేండ్లుగా నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన... ఒకదాని తర్వాత మరొకటి కాకుండా సమాంతరంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు కాకతీయ ప్రధాన కాలువలో డి-83 నుంచి డి-94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయనీ, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నా యని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా డీపీఆర్ సమర్పిస్తామని తెలిపారు. సమీక్షలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని, తదుపరి సమావేశం నాటికి వాటిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులకు సూచించారు. **రోళ్లవాగు 96 శాతం పూర్తి.....** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి, స్థానిక పరీవాహక ప్రాంతం నుంచి లభించే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించడం ప్రాజెక్టు లక్ష్యమని పేర్కొన్నారు. సర్‌ప్లస్ వీర్, హెడ్ స్లూయిస్‌లతో సహా ప్రధాన నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. బండ్-2లో కొంత భాగం అటవీ భూమిలో ఉండటంతో మిగిలిన పనులు అటవీ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నా యని చెప్పారు. సాంకేతికంగా ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వెంటనే ప్రాజెక్టును వాడుకలో తీసుకు రావాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ సూచించారు. సమీక్షలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లతో పాటు ఇంజినీర్-ఇన్-చీఫ్ ఓవి. రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రెటరీ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

(మొదటి పేజీ తరువాయి)

తమకు లేదని వెల్లడించారు. అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బాగుండాలని కోరుకుంటాం. కాంగ్రెస్ లాగా పార్టీ క్షుద్ర రాజకీయాలు మాకు తెలియదని పేర్కొన్నారు. హరీష్ రావు గుడికి పోతే తప్పా? ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయవచ్చా? కాంగ్రెస్ పార్టీలాగా మేడిగడ్డకు, చెక్ డ్యామ్‌లోనూ ధ్వంసం చేసి ఓట్లు దండుకోవాలని చూడలేదని ఆరోపించారు. నీళ్లు ఉన్నా కూడా రైతులను ఎండబెట్టే కాంగ్రెస్ సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదని అన్నారు. కరెంటు ఉండి కూడా వ్యవసాయదారుడికి 24 గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా రావడానికి మేము సిద్ధం. 24 గంటల కరెంట్ వస్తే ఇంకా ఎక్కడ ఉందో చెప్పాలి. కనీసం ఐదు, ఆరు సార్లు ప్రతిరోజూ కరెంట్ కోతలు అవుతున్నాయని విమర్శించారు. కోర్టులు చెప్పినా హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వైఖరిని ప్రజాస్వామిక వాదులు గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక ఆలోచనా విధానాన్ని గుర్తించాలని, రేవంత్ రెడ్డి హిట్లర్ అని చెప్పుకున్నట్లే రాజ్యాంగ వ్యవస్థలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర లక్షల మందికి 58 జీవో ద్వారా పట్టాలు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క పట్టా అయినా ఇవ్వలేదని, పైగా వేలాది మంది ఇళ్లను కూలగొట్టిందని ఆరోపించారు. హైదరాబాద్ లోని 10,000 ఎకరాల విలువైన భూమి పారిశ్రామిక భూముల విషయంలో రేవంత్ రెడ్డి చేస్తున్న 5 లక్షల కోట్ల స్కామ్ పైన రాష్ట్ర ప్రజలను జాగృతం చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. హిల్ట్ పాలసీ ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జేబులో వేసుకుంటుందో ప్రజలందరికీ అర్థమయ్యేలా లేఖల రూపంలో, ప్రజెంటేషన్ ల రూపంలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్లు ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు.కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకొని తెలంగాణకు నీటి వాటాల్లో అన్యాయం చేస్తే, తెలంగాణ ఉద్యమానికి మించి మరొక ఆందోళన తెలంగాణలో వస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నందినగర్‌లో మీడియాతో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. వచ్చేవారం జరిగే జీఆర్ఎంబీ సమావేశం ఎజెండా ఎందుకు అంగీకరించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం ఎజెండా పూర్తిగా తెలంగాణ హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను ఏ విధంగా కాపాడతారో రేవంత్, ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ వ్యతిరేకి ఆదిత్యనాథ్ దాస్ ని సలహాదారుగా పెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. తెలంగాణలో ఒక్క ఇంజనీర్ కూడా లేరా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చెప్పుచేతల్లోకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది. చంద్రబాబు చెప్పు చేతల్లో రేవంత్ రెడ్డి నడుస్తున్నాడు. రేవంత్ రెడ్డికి సిగ్గుంటే ఆదిత్యనాథ్ దాస్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కొట్లాడిన తెలంగాణలో మరోసారి నీళ్ల దోపిడీకి తెలంగాణ గురవుతున్నదని, ఇదే జరిగితే కచ్చితంగా బీఆర్ఎస్ మరోసారి నీళ్ల కోసం ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉంటే ఈ సమావేశాన్ని బహిష్కరించాలని సూచించారు. నార్లాపూర్‌ను ముట్టడించి పంపులను ఆన్ చేస్తామని బీఆర్ఎస్ హెచ్చరికలకు ప్రభుత్వం దిగివచ్చి పంపులని ఆన్ చేసిందని వెల్లడించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి పాలమూరు నీళ్లు ఇచ్చే సోయి లేదు. వర్షాలు పడి పక్క రాష్ట్రం నీళ్లు ఎత్తి పోసుకుంటే ముఖ్యమంత్రికి పట్టింపు లేదు. ప్రధాన ప్రతిపక్షం ముల్లు కట్టెతో పొడిస్తేనే ఈ ప్రభుత్వం స్పందిస్తుంది లేదంటే నిద్రపోతున్నదని పేర్కొన్నారు.

# నిరుద్యోగులంటే ఎందుకింత కక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా అని అన్నారు. ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో 'క్రిమినల్ వేస్ట్' అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే 'యథా రాజా.. తథా అధికారులు' అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని అన్నారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బో గస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తు న్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడం తో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- 15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం

**నిజామాబాద్,ఆగస్టు 08 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్డ్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది. డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర పక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్ధం చేశారు.

# నేడు,రేపు హైదరాబాద్ బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో పాతబస్తీలో ఆగస్టు 9వ తేదీన ఉదయం 6 గంటల నుంచి, 10వ తేదీన ఉదయం 9 గంటల నుంచి ఊరేగింపు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. మదీనా ఎక్స్ రోడ్డు నుంచి ఇంజిన్ బౌలి (చార్మినార్, నాగుల్ చింతా మీదుగా) రహదారి బోనాల ఊరేగింపు పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో ఈ రోడ్డును మూసివేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వివరించారు. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలకు చార్మినార్, ఫలక్‌నుమా వైపు నో ఎంట్రీ ఉంటుందని తెలిపారు. వాహనదారులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించినట్లు వెల్లడించారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ బోనాల సందర్భంగా ఆగస్టు 8వ తేదీ రాత్రి 9 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ ఉదయం వరకు పురానాపూల్, జియాగూడ, టప్పాచబుత్రా పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. అంబర్‌పేట్ మహంకాళి ఆలయం వద్ద ఆగస్టు 9వ తేదీ ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల వరకు మళ్లింపులు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. బస్సులు, భారీ వాహనాలు అంబర్‌పేట్గ÷÷-లఓల్గ÷వర్ మీదుగా వెళ్లాలని సూచించారు. చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఆగస్టు 9, 10వ తేదీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. సీతాఫల్‌మండి, పద్మారావు నగర్ వైపు వాహనాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.


# ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు. ఏఎంఆర్పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.

# హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

- వేలదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
- సరూర్ నగర్ స్టేడియంలో తోపులాట




**హైదరాబాద్,ఆగస్టు 08 :** నగరంలోని సరూర్‌నగర్ స్టేడియం వద్ద తోపులాట జరిగింది. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. శనివారం, ఆదివారం డ్రైవర్ల ఎంపిక ఉంటుందని హైడ్రా ప్రకటించింది. దీంతో ఇందులో పాల్గొనేందుకు నిరుద్యోగులు భారీగా తరలిరావడంతో తోపులాట జరిగింది. ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో

# శోభనా కాలనీ -- జవహర్ నగర్ బ్రిడ్జి మీద కుంగిన రోడ్డు పరిశీలన

**- ప్రజల భద్రతే మా ధ్యేయం .....**

**-- తక్షణ చర్యలకు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆదేశాలు**

బాలానగర్ ఆగస్టు 09 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శోభనా కాలనీ జవహర్ నగర్ కాలనీలను కలిపే బ్రిడ్జి ప్రారంభ భాగంలో రోడ్డు కుంగిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను స్థానికులు వెంటనే మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే సతీష్ గౌడ్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి, ప్రమాదాలు జరగకుండా రోడ్డు కుంగిన ప్రాంతంలో అత్యవసరంగా బారికేడ్లు ఏర్పాటు చేయించారు. వాహనదారులు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంఎంసీ ఫతేనగర్ సహాయ ఇంజనీర్ వరుణ్ దేవ్ తో కలిసి కుంగిన ప్రాంతాన్ని స్వయంగా పండాల సతీష్ గౌడ్ పరిశీలించి పరిస్థితిని క్షుణ్ణంగా అంచనా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాత్కాలికం గా వెట్ మిక్స్ వేసి రోడ్డు మరింత కుంగిపోకుండా చర్యలు చేపడ తామని, అనంతరం బ్రిడ్జి నిర్మాణ స్థితిని సాంకేతిక నిపుణులతో సమగ్రంగా పరిశీలించి, అవసరమైతే కొత్త కల్వర్టు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేస్తామని తెలిపారు. రోడ్డు కుంగిపోవడం వల్ల ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా త్వరితగతిన మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరుతూ ఆయన, ప్రజల ప్రాణాలు, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జవహర్ నగర్ అధ్యక్షులు కుక్కల రాము, ముదిరాజ్ శేఖర్, గట్ల సురేందర్, నాయుడుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా మాజీ కార్పొరేటర్ తక్షణ స్పందనను అభినంది స్తూ, కుంగిన రోడ్డుకు శాశ్వత పరిష్కారం కల్పించి బ్రిడ్జి భద్రత ను బలోపేతం చేయాలని అధికారులను కోరారు. ప్రజల రాక పోకలకు అంతరాయం కలగకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.




# భర్తపై అనుమానంతో వివాహిత ఆత్మహత్య.

**● 7 నెలల చిన్నారిని అత్తకు అప్పగించి ఉరివేసుకున్న మహిళ**

**● బాలానగర్ సుమిత్రానగర్‌లో విషాద ఘటన..**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



బాలానగర్ ఆగస్టు 09 ( పీపుల్స్ న్యూస్) సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. భర్తపై అనుమానాలు, కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మెదక్ జిల్లా, మెదక్ మండలం మక్తా భూపతిపూర్‌కు చెందిన దొమ్మాట నవనీత (28)లిలికు మల్లేశంతో వివాహమైంది. ఆమె భర్తతో కలిసి బాలానగర్ పరిధిలోని సుమిత్రానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తోంది. వీరికి ఏడు నెలల కుమారుడు కృష్ణివ్ ఉన్నాడు. భర్త ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో నవనీత తన ఏడు నెలల కుమారుడిని అత్త వద్ద ఆడుకునేందుకు అప్పగించి మరో గదిలోకి వెళ్లింది. కొంతసేపటి తర్వాత ఆమె ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.భర్తపై అనుమానాలే కారణమా? ప్రాథమిక విచారణలో భాగంగా పోలీసులు కుటుంబ సభ్యులను విచారించగా.. నవనీత భర్త మద్యపానానికి అలవాటు పడినట్లు, అంతేకాకుండా మరో మహిళతో తన భర్తకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఆమె కొంతకాలంగా మనస్తాపానికి గురవుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో శనివారం ఆమె భర్త తన స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. వెళ్లవద్దని నవనీత అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఆయన స్నేహితులతో కలిసి చీరాలకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయంతో తీవ్ర మనస్తాపానికి గురైన నవనీత ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్యకు దారితీసిన పూర్తి కారణాలు, కుటుంబ పరిస్థితులు, ఇతర అంశాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి తదుపరి చర్యలు చేపట్టినట్లు సమాచారం.ఏడు నెలల పసిబిడ్డను తల్లి ఒడికి దూరం చేసిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# బోనాల పండుగకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

**-- నిర్వాహకులతో బాలానగర్ ఏసీపీ సమావేశం..**

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచన**

**-- బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి .....**




బాలానగర్ ఆగస్టు 09 ( పీపుల్స్ న్యూస్)
బోనాల పండుగను పురస్కరించుకుని ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు బాలానగర్ ఏసీపీ ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు చేపట్టడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల నిర్వహణలో పోలీసు శాఖ సూచించే నిబంధనలు, మార్గదర్శకాలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ సూచించారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

**-- ప్రజల భద్రతకు ప్రాధాన్యత.....**

బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల రద్దీ, ఊరేగింపులు, ప్రత్యేక కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఏసీపీ సూచించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో వాహనాల రాకపోకలు, భక్తుల రద్దీ, ఊరేగింపు మార్గాలు, పార్కింగ్ తదితర అంశాలపై నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

**-- పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి.......**

బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఏసీపీ కోరారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసుల సూచనలను పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందంగా జరుపుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని బాలానగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మనూ లో సివిల్స్ కు ఉచిత శిక్షణ

**ఉత్తమ విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు**



ఖమ్మం /నేలకొండపల్లి, ఆగష్టు08(పీపుల్స్ న్యూస్)
2027లో జరగనున్న యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా అభ్యర్థులు, హైదరాబాద్ లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ వారు అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా జాతీయ స్థాయిలో సివిల్స్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు గాను ఒక ఏడాది పాటు ఉచిత భోజన, వసతి సౌకర్యాలతో కూడిన శిక్షణను విశ్వవిద్యాలయం అందిస్తుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ 10వ తరగతి సర్టిఫికేట్, డిగ్రీ సర్టిఫికేట్ మరియు పాస్పోర్ట్ సైజ్ తో ఆగష్టు 12 తేదీలోగా ఫోటోతో https://manuu.gleamappstore.com వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 16న నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఈ శిక్షణ పొందే అవకాశం లభిస్తుందని పేర్కొంటూ, అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# వైష్ణవి టెక్నో స్కూల్ లో ఉత్సహంగా అమ్మవారి బోనాలు





కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్)
ఆషాడ మాస అమ్మవారి బోనాల ఉత్సవాల సందర్భంగా శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ సంజయ్పూరి కాలనీలో గల వైష్ణవి టెక్నో స్కూల్ లో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుంచి అమ్మవారి ఆలయానికి పోతురాజులు బొనాల పాటలకు నృత్యాలతో డప్పు చప్పులతో వెళ్ళి అమ్మవారికి ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వైష్ణవి విద్యా సంస్థల చైర్మన్ చెప్యాల నర్సింహులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రాదాయాలకు ప్రతికగా ఆషాడ మాస అమ్మవారి బోనాలని అన్నారు. విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానమే కాకుండ మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియపరిచేందుకు ప్రతి యేటా పాఠశాలలో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**-- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి:**

**-- సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ**



బాలానగర్ ఆగస్టు 09 ( పీపుల్స్ న్యూస్)
నిరుద్యోగ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ డిమాండ్ చేశారు.సీపీఐ జాతీయ పార్టీ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 14 వరకు నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా శనివారం బాలానగర్ మండలం రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వ హించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలను కలిసి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, చదువుకున్న యువతకు తగిన ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు, ప్రైవేటు రంగంలోనూ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అర్హత ఉన్నప్పటికీ ఆసరా పింఛన్లు అందని వృద్ధులు, వితంతువులు, ఇతర అర్హులైన వారికి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. పేద కుటుంబాలకు అత్యంత అవసరమైన రేషన్ కార్డులు ఇప్పటికీ లేని వారికి ఎలాంటి జాప్యం లేకుండా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొం టున్న స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్క ష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కాలనీలో అవసరమైన తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులను కోరారు. పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలను పట్టించుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడటమే పాదయాత్ర ప్రధాన ఉద్దేశమని సీపీఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీనగర్ శాఖ కార్యదర్శి కే. మనోచారి, గంగన్న, పాండు, ఉమాదేవి, రాములు, దావీద్ తదితర సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బోనాల పండుగను ప్రజలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్) :** ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న బోనాల పండుగను ప్రజలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్హెచ్ఓ సుధీర్ కుమార్ కోరారు. బోనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాము. నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.



## అమ్మవారి బోనాల సందర్భంగా వైన్ షాపులు బంద్

**మల్కాజిగిరి కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్) :**
ఆషాడ మాస అమ్మవారి బోనాల 2026 సందర్భంగా ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న వైన్ షాపులు, తాటి కల్లు దుకాణాలు , రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు (స్టార్ హోటళ్లలోని బార్లు రిజిస్టర్డ్ క్లబ్‌లను మినహాయించారు. ఈ నెల 9 ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 10వ తేది ఉదయం 10 గంటల వరకు మూసివేయబడతాయని తెలిపారు. ప్రజలు ఈ ఆదేశాలను గౌరవించి, పోలీసు శాఖకు సహకరించి, బోనాల పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ విజ్ఞప్తి చేశారు.

## భద్రతకు ముందస్తు సన్నద్ధతే బలం!



**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్) :**
చర్లపల్లి ఇండియన్ ఆయిల్ గ్యాస్ వద్ద శనివారం ఉదయం భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. కీలక సంస్థ ప్రాంగణం , పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, భద్రతా ప్రమాణాలు రక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన, సమర్థవంతమైన సమన్వయం, సమగ్ర భద్రతా చర్యలు చేపట్టేలా సిబ్బంది సన్నద్ధతను మాక్ డ్రిల్ ద్వారా పరీక్షించారు.

## కూలుతోన్న వంతెనలు

**తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 8**

ఉమ్మడి పశ్చిమ గోదావరిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలు.. తప్పని ఇబ్బందులు



ఉమ్మడి పశ్చిమ గోదావరిలో పలు చోట్ల ప్రధాన రహదారుల మధ్య వున్న వంతెనలు, గ్రామాల్లో పంట కాల్వలపై వున్న బ్రిడ్జిలు శిథిలావస్థకు చేరాయి. రైలింగులు విరిగిపోవడం, శ్లాబ్ పెచ్చులూడి అధ్వాన స్థితికి చేరాయి. ఆయా గ్రామాల మీదుగా ప్రయాణాలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి వంతెనల నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు.కూలిన 'మాధవరం కంసాలిపాలెం వంతెన: తాడేపల్లిగూడెం మండలం మాధవరం--నిడదవోలు మండలం కంసాలిపాలెం మధ్య ఎర్రకాలువ వంతెన కూలి పోయి ఎనిమిదేళ్లు గడుస్తోంది. ఈ వంతెన లేక ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వంతెన నిర్మాణం కోసం రూ.9.5 కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేశారు. సమస్య పరిష్కా రానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చొరవతో రూ.18లక్షలతో ప్రత్యామ్నా యంగా రెండు గ్రామాల మధ్య ఎర్రకాలువపై సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.రైలింగ్ విరిగిన కోళ్లపర్రు వంతెనఆకివీడురూరల్ : ఆకివీడు మండలం కోళ్లపర్రు వంతెన శిథిలావస్థకు చేరుకుంది. తరటావ-- క్రొత్తచెరువు రోడ్డులో భాగంగా చినకాపవరం డ్రెయిన్‌పై సుమారు 70 ఏళ్ల క్రితం ఈ వంతెన నిర్మించారు. ఈ వంతెనపై ఒక్క వాహనం మాత్రమే వెళ్లడానికి అవకాశం ఉంటుంది. 30 టన్నుల వాహనాలు ఈ వంతెనపై ప్రయాణించడం వల్ల రైలింగ్‌లు విరిగిపోయి, శ్లాబ్‌లు పెచ్చులూడి ప్రమాదకరంగా తయారైంది. వరద సమయంలో వంతెన మీద నుంచి నీరు ప్రవహిస్తుంది. ఈ వంతెన మీదుగా రాజులపేట, క్రొత్తచెరువు, కళింగగూడెం, చినిమిల్లిపాడు, వాపోతున్నారు. 2025లో వంతెన నిర్మాణానికి రూ.5 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్టు ఆర్అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు తెలిపారు.ప్రమాదకరంగా మండపాక వంతెనలుతణుకు రూరల్ : తణుకు మండలం మండపాక మదు గుపై రెండు వంతెనలు శిథిలావస్థకు చేరి ప్రమాద కరంగా మారాయి. తణుకు నుంచి మండపాక మీదుగా వేల్పూరు, అత్తిలి మండలం బల్లిపాడు వెళ్లే ఈ రోడ్డులో రెండు చోట్ల మండపాక మడుగు నుంచి అత్తిలి కాలువకు ఉన్న వైర్, మండపాక వేల్పూరు రోడ్డులో వేల్పూరు రైల్వే గేటు సమీపంలో మండపాక మడుగుపై వున్న వంతెనలు కొంతకాలంగా శిథిలా వస్థకు చేరాయి. ఈ వంతెనలు రోడ్డు కంటే పల్లంగా ఉండడంతో పాటు రక్షణ గోడలు కూలిపోవడంతో ప్రమాదకరంగా మారియి. మండపాకలో రెండు చోట్ల వంతెనల నిర్మాణానికి రూ.2.20 కోట్లతో ప్రతిపాదనలు, యల్లారమ్మ గుడి సమీపం వద్ద వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు తదితర వంతెనలకు ప్రతిపాదనలు పంపించామని నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని తణుకు పంచాయతీరాజ్ డీఈఈ కోనా సత్యరుషి తెలిపారు.

# భక్తి శ్రద్దలతో అమ్మవారి బోనాలు

**- ఘనంగా ఠాగూర్స్ హై స్కూల్ లో బోనాల ఉత్సవాలు**





**కుత్బుల్లాపూర్ , ఆగస్టు 8 (పీపుల్స్? న్యూస్ )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లో గల ఠాగూర్స్ హై స్కూల్ లో శనివారం ఆషాఢ మాస అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుంచి అమ్మవారి ఆలయానికి పోతురాజుల నృత్యాలతో డప్పు చప్పులతో వెళ్ళి అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బండారి సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రాదాయాలను మర్చిపోకుండ ఉండేందుకు ప్రతి యేటా అమ్మవారి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులలో ఆధ్యాత్మికతతో పాటు సంప్రాదాయాల పట్ల గౌరవం పెంపోందుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణంలో విద్యార్థులు తమ ఆట పాటలతో సందడి చేసి ఆహుతులను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎడ్యూకేషనల్ ట్రస్టు ఫౌండర్ ఇక్కుర్తి నారాయణ రావు, పాఠశాల డైరెక్టర్ బండారి నేహా, ఉమారాణి, నిర్మల, స్థానిక నాయకులు జల్దా లక్ష్మీనాథ్, రంగ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో "మీ సురక్ష -- సహచరి" కార్యక్రమం నిర్వహణ









**మల్కాజ్గిరి కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్) :**
మల్కాజిగిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన "మీ సురక్ష -- సహచరి" కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో మహిళలు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పోలీసులు మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, ముఖ్యంగా మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, రోడ్డు భద్రత, మహిళల చట్టపరమైన హక్కులు మరియు పోలీస్ సేవలపై అవగాహన కల్పించడం.
ఈ సందర్భంగా వివరించారు. మహిళలు తమ పరిసర ప్రాంతాల్లో ఎదురయ్యే భద్రతా సమస్యలు, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా ఇతర సమస్యలను పోలీసుల దృష్టికి నిర్భయంగా తీసుకురావాలని సూచించారు. "మీ సురక్ష -- సహచరి" కార్యక్రమంలో భాగంగా మహిళలు జశీఎఎబఅఱఎ ఝటవ్ఎ ూఎఝంయఝఇశీతీంగా పోషించాల్సిన పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జి. శంకర్ రాజు, ఎఉసీపీ ట్రాఫిక్, ట్రిముల్ఘెర్రీ డివిజన్ పాల్గొని మహిళలతో మాట్లాడారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగం మరియు ప్రజలు--పోలీసుల మధ్య సహకారం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పి. రమణయ్య, , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ట్రిముల్ఘెర్రీ, కార్ఖానా ూడూ పోలీస్ స్టేషన్ ూనూ, అలాగే ాూజూ, కార్ఖానా డివిజన్ ూడూ పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలకు మతం ఉరి

**- ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్**



**వనపర్తి, ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్) :** ప్రశ్నించే గొంతుకలకు బిజెపి మతం ఉరి వేస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్, వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ ఆరోపించారు. శనివారం వనపర్తి పార్టీ ఆఫీస్ ఆవరణలో జాతీయ పార్టీ పిలుపుమేరకు ఆగస్టు 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర, సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ పోస్టర్లను ఆవిష్కరించారు. హిందుత్వ, రామ మందిరం పేరుతో ప్రజలను మభ్యపెట్టి ప్రజా సమస్యలనుంచి ప్రజల దృష్టి మరల్చుతున్నారు అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను మతం దేవుని పేరు చెప్పు అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాక్రో జనతా పార్టీ యువత నీట్ పేపర్ లీక్ పై ఢిల్లీలో ఆందోళన చేస్తే క్రూరంగా అణచివేసే ప్రయత్నం చేసిన చివరకు ప్రభుత్వం దిగివచ్చి విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు అంగీకరించక తప్పలేదు అన్నారు. మార్పు మొదలైందని ప్రజలు తిరగబడితే తలవంచక తప్పదు అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను, అధిక ధరలు తగ్గిస్తామని సామాన్యులను, స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం వెనక్కు తెచ్చి ప్రతి రైతు ఖాతలోరూ. 15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. స్వాతంత్రానికి ముందు నుంచి నేటి వరకు కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా విభజించి నిర్వీర్యం చేశారన్నారు. పారిశ్రామికవేత్తలు సంపన్నులకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకు రోజుకి 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచారన్నారు. అమెరికాతో స్వేచ్ఛ వ్యాపార ఒప్పందంతో రైతులకు ఉరితాలు పేనారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వి బి జి రాంజీగా మార్చి మార్చి, 90% గా ఉన్న కేంద్ర వాటాను 40 కి తగ్గించుకోవడంతో పథకం ప్రమాదంలో పడిందన్నారు. వీటన్నింటినీ ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు. వనపర్తి లో చైతన్య యాత్ర ఆగస్టు 9 నుంచి యాత్ర ప్రారంభమవుతుందని, పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ముగింపుగా సెప్టెంబర్ 1న ఢిల్లీ రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, నేతలు కళావతమ్మ, రమేష్, మోష, శ్రీ రామ్, పృథ్వి నాదం, శేఖర్, చిన్న కుర్మన్న, వంశీ, శిరీష, లక్ష్మీనారాయణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శత్రువుల కోసం పదడుగులు ముందే ఉంటా



**విజయవాడ, ఆగస్టు 8:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బుద్దా వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారంతో పాటు బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలను కూడా టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ పార్లమెంట్‌సభ్యుడు ఈ నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. పార్టీ కోసం నాలుగడుగులు వెనక్కి, శత్రువు కోసం పది అడుగులు ముందుంటామని తెలిపారు. 2009లో వెల్లంపల్లి శ్రీనివాస్ రాజకీయాల్లోకి వచ్చారని వెంకన్న తెలిపారు. శ్రీనివాస్ రాజకీయ నేత కాదని... పైరవీలు చేసుకునే పైరవీల నాయకుడంటూ ధ్వజమెత్తారు. ‘నువ్వు రాజకీయ ఊసరవెల్లివి.. నిన్ను పుచ్చిపోయిన వంకాయలతో మీ నాయకులే కొడతారు. నువ్వు కొబ్బరి చిప్పల దొంగవి.. తెలుగుదేశం పార్టీ నాయకులు, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ మీద పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదు’ అంటూ బుద్దా వెంకన్న హెచ్చరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, పొలిట్ బ్యూరో సభ్యులు షరీఫ్, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.

# కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు



**అమరావతి, ఆగస్టు 8:** రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక ‘గొడ్డలి పార్టీ’, ‘క్రిమినల్ పార్టీ’ అంటూ వ్యాఖ్యానించారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి.. కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్‌నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వరరావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు.

# తిరుపతి సోనోవిజన్ షాపులో రూ.2 కోట్ల విలువైన ఫోన్ల చోరీ




**తిరుపతి, ఆగస్టు 08:** నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న సోనోవిజన్ షాపులో శుక్రవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. 50 యాపిల్ ఐఫోన్లు, ఇతర కంపెనీలకు చెందిన మరో 200 సెల్ ఫోన్లతోపాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులను అపహరించారు. శనివారం ఉదయం షాపు తెరిచి లోపలికి వెళ్లిన సిబ్బందికి.. వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. దీంతో ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోనోవిజన్ షాపుతోపాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన వస్తువుల విలువ దాదాపు రూ. 2 కోట్లు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో షాపు సిబ్బంది స్పష్టం చేశారు.

# బాల్యం నుంచే సమానత్వం బోధించాలి”






**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 8 (పీపుల్స్ న్యూస్) :**

అమ్మాయిలు, అబ్బాయిలకు చిన్నప్పటి నుంచే సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతి (కన్సెంట్) విలువలను నేర్పించాలని వక్తలు పిలుపునిచ్చారు. స్టాండ్ విత్ హెర్ ప్రచారంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని వీహబ్‌లో నిర్వహించిన ఆరో విడత ప్యానెల్ చర్చలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని పేరెంటింగ్‌లో తల్లిదండ్రుల పాత్రపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సీఐడీ, ఏసీబీ, మహిళా భద్రత విభాగాల డీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. సమానత్వం, గౌరవం, సమ్మతి వంటి విలువలను పిల్లలకు బాల్యం నుంచే అలవాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అబ్బాయిలు తమ భావోద్వేగాలను భయపడకుండా వ్యక్తపరిచే వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలని సూచించారు. బాధ్యత, సానుభూతి, పరస్పర గౌరవం వంటి విలువలు కుటుంబంలోనే పెంపొందుతాయని చెప్పారు. నటి అమల అక్కినేని మాట్లాడుతూ విద్యతో పాటు వివేకం కూడా పిల్లలకు నేర్పడం ఎంతో ముఖ్యమన్నారు. మంచి--చెడుల మధ్య తేడాను గుర్తించే సామర్థ్యాన్ని చిన్నప్పటి నుంచే పెంపొందించాలని సూచించారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న మూస ధోరణులను పిల్లలపై రుద్దకుండా, ప్రతి విషయాన్ని వారికి అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. అబ్బాయిలు, అమ్మాయిలు ఎలా ఉండాలనే పాత అభిప్రాయాలను ప్రశ్నించేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. వ్యవస్థాపకుడు ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో గ్యాడ్జెట్‌లకు దూరంగా పిల్లలతో నిత్యం మాట్లాడేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని అన్నారు. అలాంటి సంభాషణలే పిల్లల్లో నమ్మకాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్ర విభాగం ఆచార్యురాలు ప్రొఫెసర్ అనురేఖ చారి వాఘ్ మాట్లాడుతూ ‘నో’ చెప్పడం అమ్మాయిలకే కాదు, ‘నో’ను గౌరవించడం అబ్బాయిలకు కూడా నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మతి అంటే పరస్పర గౌరవమేనని వివరించారు. పరిశోధకుడు చిన్నగారి చరణ్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల ప్రవర్తనను అనుకరిస్తారని, అందువల్ల పెద్దలు తమ ప్రవర్తనలోనే మంచి విలువలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. చర్చలో పిల్లలకు సమానత్వం, గౌరవం, భావోద్వేగాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ, వ్యక్తిగత హద్దుల పట్ల గౌరవం వంటి విలువలు ఇంటి నుంచే నేర్పించాల్సిన అవసరాన్ని వక్తలు నొక్కిచెప్పారు. కుటుంబంలోనే సమానత్వం ఆచరణలో ఉంటే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఏడాది పొడవునా నిర్వహిస్తున్న స్టాండ్ విత్ హెర్ కార్యక్రమం ద్వారా ప్రతి నెలా ఒక సామాజిక అంశంపై చర్చలు నిర్వహిస్తూ లింగ సమా నత్వంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

# అమరావతిని గ్రీన్ సిటీగా మార్చేలా ప్రణాళిక

**విజయవాడ:** రాష్ట్రంలో పర్యావరణహిత భవనాల నిర్మా ణాన్ని ప్రోత్సహించేందుకు అభివృద్ధి, అనుమతి ఫీజుల్లో భారీ రాయితీలను ప్రభుత్వం ప్రకటిం చింది. ఇప్పటివరకు కేవలం బహుళ అంతస్తుల భవనాలకే పరిమితమైన ఈ రాయితీలను, ఇకపై చిన్న భవనాలు, సాధారణ వాణిజ్య, నివా స సముదాయాలకు కూడా వర్తింపజేస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. దేశంలో మరెక్కడా లేని విధంగా : పర్యావరణ పరిరక్షణ కోసం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన గ్రీన్ బిల్డింగ్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి. నారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్‌కుమార్ ఈ విషయాలను వెల్లడించారు. హరిత భవనాల నిర్మాణానికి సంబంధించి ఐజీబీసీ ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం డెవలప్‌మెంట్ ఫీజుల్లో రాయితీలు కల్పిస్తోందన్నారు. ప్లాటినం రేటింగ్ సాధించిన భవనాలకు 20% రాయితీ గోల్డ్ రేటింగ్ సాధించిన భవనాలకు 15% రాయితీ




సిల్వర్ రేటింగ్ సాధించిన భవనాలకు 10% రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రాయితీలను అందిస్తోందని, దీంతో పర్యావరణహిత నిర్మాణాల్లో దేశంలోనే ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉండాలనేది తమ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారని అన్నారు. గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు : రాజధాని అమరావతిని అత్యుత్తమ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు రాజధానిలో ఏకంగా మూడు వేల కిలోమీటర్ల మేర వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. 30 నుంచి 35 శాతం విస్తీర్ణాన్ని కేవలం జలాశయాలు, పచ్చదనం జోన్లకే కేటాయించారని చెప్పారు. ఐజీబీసీ అమరావతి చాప్టర్ ఏర్పాటు కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే రాజధానిలో స్థలం కేటాయించిందని, అక్కడ ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ బిల్డింగ్ నిర్మించి ఆదర్శంగా నిలవాలని సీఆర్‌డీఏ అధికారులు సూచించారు. సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీసు సైతం : ఇటీవల సీఎం చంద్రబాబు ప్రారంభించిన సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీసు సైతం నెట్-జీరో ఎనర్జీ భవనంగా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు. భవన నిర్మాణ రంగంలో వాడే సిమెంట్, స్టీల్ తదితరాల వల్లే సుమారు 40% కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయని సీఐఐ, ఐజీబీసీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. 2001లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో హైదరాబాద్‌లో ఐజీబీసీకి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. నేడు అది దేశవ్యాప్తంగా 16 బిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రీన్ భవనాలకు సర్టిఫికేషన్ ఇచ్చే స్థాయికి ఎదిగిందన్నారు. వెలుతురు గాలి వచ్చేలా డిజైన్ : పాతకాలపు మండువా లోగిళ్ల తరహాలో సహజసిద్ధమైన వెలుతురు, గాలి వచ్చేలా భవనాలను డిజైన్ చేసుకోవాలని నిపుణులు సూచించారు. దీనివల్ల కరెంటు వాడకం, ఏసీల అవసరం తగ్గుతుందన్నారు. వాడిన నీటినే 70% వరకు ట్రీట్ చేసి తిరిగి వినియోగించుకునే డ్యూయల్ ప్లంబింగ్ సిస్టమ్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ ప్యానెల్స్ వాడకం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. ఐజీబీసీ సర్టిఫైడ్ భవనాల్లో ఆక్సిజన్ లెవెల్స్ సమృద్ధిగా ఉండి, నివసించే వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, ఆఫీసుల్లో ఉద్యోగుల పనితీరు పెరుగుతుందని వివరించారు. ప్రజలు, బిల్డర్లు ఇళ్లు కట్టుకున్నా, కొనుక్కున్నా ఐజీబీసీ రేటింగ్ ఉందో లేదో చూసుకోవాలని కోరారు.

# మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితి విషమం

**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరంలో యువకులు కారుతో ఢీకొట్టిన ఘటనలో బ్రెయిన్ డెడ్ అయిన మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థి ప్రియాంకకు చికిత్స కొనసాగుతోంది. ప్రియాంకకు ఆప్నియా టెస్ట్ (తీవ్రమైన గాయాలు లేదా కోమాలో ఉన్న రోగికి మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి చేసే పరీక్ష) చేయడానికి వైద్యులు యత్నించినా శరీరం సహకరించకపోవడంతో టెస్ట్‌ను విరమించారు. కిమ్స్ వైద్యులు ప్రియాంక ఆరోగ్యంపై కుటుంబసభ్యులతో చర్చించారు. ఈనెల 3న రాజమహేంద్రవరంలో ప్రియాంకతో పాటు మరో విద్యార్థి ఉన్న బైకును యువకులు కారుతో ఢీకొట్టారు. అనంతరం కారుతో ఎక్కించడంతో వైద్య విద్యార్థి ప్రియాంక తలకు తీవ్రగాయాలు అయ్యాయి. కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. ఆప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు.



అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలే దు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా అని కంటతడి పెట్టుకున్నారు. అసలేం జరిగిం సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది” అని కంటతడి పెట్టుకున్నారు. అసలేం జరిగిందంటే: రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో ర్యాష్‌గా కారు నడుపుతూ ఇద్దరు పీజీ వైద్య విద్యార్థులను ఇద్దరు యువకులు ఢీకొట్టిన ఘట న తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈనెల 3న నిందితులు ఇద్దరు మద్యం సేవించి ఏవీ రోడ్డులో ఉన్న ప్రసాదిత్యా మాల్?లో సినిమా చూసేందుకు వెళ్లారు. మద్యం సేవించినందున మాల్ సిబ్బంది వీరిని లోనికి అనుమతించలేదు. ఆ తర్వాత వేగంగా కారులో బయటకు వెళ్తూ గేటు వద్ద స్కూటీని ఢీకొట్టారు. ఆపై రోడ్డుపైకి వెళ్లే క్రమంలో మరోసారి బలంగా ఢీకొట్టి వారి మీద నుంచి కారును పోనిచ్చారు. ఈ ఘటనలో స్కూటీపై వెళ్తున్న ఇద్దరు వైద్య విద్యార్థులు గాయపడ్డారు. ప్రమాద సమయంలో స్కూటర్ వెనుక భాగంలో కూర్చున్న ప్రియాంక అనే విద్యార్థిని తలకు తీవ్ర గాయలయ్యాయి. దీంతో ఆమెను బ్రెయిన్? డెడ్?గా వైద్యులు ప్రకటించారు. నిందితులు సురావరపు దస్వంత్ ఏ1గా, ఆంద్రూ జోసఫ్ అద్వర్డ్స్ ఏ2గా చేర్చి కేసు నమోదు చేశారు. మాల్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినం దుకు మరో కేసు నమోదు చేసి, పోలీసులు అదుపులోకి రిమాండ్‌కు తరలించారు.

# నోళ్లు అదుపుతప్పితే ఇళ్లకు వచ్చి కొడుతాం



**అమరావతి, ఆగస్టు 8:** విమర్శలు హుందాగా చేయాలని, హద్దు మీరి నోరు పారేసుకుంటే ఇళ్లకు వచ్చి కొడతామని వైసీపీ నేత పేర్ని నానికి, ఆ పార్టీ నాయకులకు టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ వార్నింగ్ ఇచ్చారు. ఆయన మీడియాతో మా ట్లాడుతూ. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నా రని మండిపడ్డారు. నిరసనల పేరుతో రోడ్లపైకి వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడితే చూస్తూ ఊరుకునేది లేదని, డీఎస్సీపై చర్చకు సిద్ధమని సవాల్ చేస్తే ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడితే సహించేది లేదని బొండా ఉమ స్పష్టంచేశారు. ‘మీరు రప్పా.. రప్పా.. అంటే చూస్తూ ఊరుకోవాలా..?’ అని ప్రశ్నించారు. తాము కనుక రౌడీయిజం చేస్తే మీరు రోడ్లపై తిరగలేరని అన్నారు. ‘నా టికెట్ గురించి మాట్లాడటానికి మీరెవరు?’ అని నిలదీశారు. తమ అధినేత చంద్రబాబు అనుకుంటే టికెట్ ఇస్తారని చెప్పారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో తన నియోజకవర్గం టాప్-8 లో ఉందని తెలి ఆయన, ఇకపై హద్దు మీరి ప్రవర్తిస్తే ఎక్కడికైనా వచ్చి సంగతి తేలుస్తామని హెచ్చరించారు.

# హనీ ట్రాప్‌లో పడి దేశ రక్షణ సమాచారం లీక్- IAF వింగ్ కమాండర్ అరెస్టు

హనీ ట్రాప్‌లో చిక్కుకొని దేశ రక్షణ సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణలపై ఒక ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) వింగ్? కమాండర్‌ను అరెస్టు చేసినట్లు వైమానిక దళ అధికారులు శనివారం తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు ఆయనను 'వలపు వల'(హనీ ట్రాప్)లోకి లాక్కున్నారని పేర్కొన్నారు. సదరు అధికారిని తమ నిఘాలో ఉంచి, తర్వాత సంబంధిత విచారణ సంస్థలకు అప్పగించామని చెప్పారు. తాము తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల వల్లే సదరు అధికారి పట్టుబడ్డారని తెలిపారు. అధికారిక రహస్యాల చట్టం (అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్) ప్రకారం, ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.దిల్లీ పోలీసుల ప్రకారం, రక్షణ రంగానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని లీక్ చేసినందుకు ఐఏఎఫ్? వింగ్? కమాండర్?ను అరెస్టు చేశారు. ప్రస్తుతం అతను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. దేశ రక్షణకు సంబంధించిన రహస్య పత్రాలను, సమాచారాన్ని శత్రుదేశాలకు అందించారనే ఆరోపణలపై, సదరు అధికారిపై అఫీషియల్? సీక్రెట్స్? యాక్ట్? నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు.ఎలా పట్టుబడ్డాడు?విశ్వసనీయ వర్గాల సమాచారం




ప్రకారం, ఐఏఎఫ్ అధికారి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు పన్నిన హనీ ట్రాప్‌లో పడ్డాడు. తన తోటి ఉద్యోగి మొబైల్ ఫోన్‌ను కంట్రోల్ చేసేందుకు, డేటాను తస్కరించే ఓ సాఫ్ట్‌వేర్‌ను అందులో ఇన్?స్టాల్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ఐఏఎఫ ఇంటెలిజెన్స్ వింగ్, దిల్లీ పోలీసులకు ఇచ్చిన తర్వాతే సదరు అధికారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసుపై ప్రస్తుతం అన్నికోణాల్లో దర్యాప్తు జరుగుతోంది.

ఇంతకు ముందు కూడా ఇాగే!

గతేడాది కూడా పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై అల్వార్ ప్రాంతానికి చెందిన మంగత్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, అతను అల్వార్‌లో ని కంటోన్మెంట్‌పై, సైనికుల కదలికలపై నిఘా పెట్టాడని రాజస్థాన్ పోలీసులు తెలిపారు. అతను పాకిస్థానీ హ్యాండ్లర్ అయిన 'ఇషా శర్మ' (నకిలీ పేరు) పన్నిన వలపువలలో చిక్కుకున్నాడని తెలిపారు. ఆ మహిళా పాక్ హ్యాండ్లర్? నిందితుడికి డబ్బు ఆశచూపి, నిఘా సమాచారాన్ని సేకరించే ప్రయత్నం చేసిందని చెప్పారు. మంగత్ సింగ్ అప్పటికి రెండేళ్లుగా సోషల్ మీడియా వేదికల ద్వారా పాక్ హ్యాండ్లర్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు.ఫొటోలు పెట్టొద్దు- రీల్స్ చేయొద్దుగతంలోనూ ఇలాంటి ఘటనలే వెలుగుచూశాయి. దీనితో 2023 ఆగస్టులో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న కేంద్ర పోలీసు బలగాలకు కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. ఆన్‌లైన్ ఫ్రెండ్?షిప్? జోలికి వెళ్లవద్దని, సోషల్ మీడియాలో వీడియోలు, రీల్స్ చేయొద్దని తమ సిబ్బందిని కేంద్ర పోలీసు బలగాలు హెచ్చరించాయి. వీటి వల్ల హనీట్రాప్?కు గురయ్యే ప్రమదం ఉందని తెలిపాయి. ముఖ్యంగా దేశరక్షణకు సంబంధించిన సున్నితమైన సమాచారం శత్రువులకు చేరుతుందని హెచ్చరించాయి.కొంత మంది సిబ్బంది యూనిఫామ్‌లోనే తమ వీడియోలను సోషల్‌మీడియాలో షేర్ చేస్తున్నట్లు, కేంద్ర నిఘా సంస్థలు చేపట్టిన పరిశీలనలో వెల్లడైంది. దాంతోపాటు సున్నితమైన ప్రదేశాల్లో దిగిన ఫొటోలను షేర్ చేయడం, ఆన్‌లైన్‌లో స్నేహితుల కోసం రిక్వెస్ట్‌లు పంపడం వంటి చర్యలను నిఘా సంస్థలు గుర్తించాయి. దీనితో కేంద్ర పారామిలిటరీ, పోలీసు బలగాలకు కేంద్ర నిఘా సంస్థలు లేఖ రాశాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు బలగాలు తమ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశాయి. యూనిఫామ్‌లో ఉన్న వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని సూచించాయి. ఆన్‌లైన్‌లో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయొద్దని స్పష్టం చేశాయి. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే తీవ్రమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించాయి. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, ?బార్డర్? సెక్యూరిటీ ఫోర్స్?, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బందికి ఈ ఆదేశాలు అందాయి. అయినప్పటికీ పాక్ హ్యాండ్లర్లు హనీట్రాప్?లో కొందరు అధికారులు పడుతుండడం గమనార్హం.

## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం.. డీలిమిటేషన్‌కు మద్దతు ప్రకటిస్తూ..



**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు.మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.

# రష్యా ఆంక్షల బిల్లుకు అమెరికా సేనేట్ ఆమోదం.



**వాషింగ్టన్:** రష్యాపై ఆంక్షల బిల్లును శుక్రవారం అమెరికా సేనేట్ ఆమోదించింది. దీని వల్ల అమెరికా, చైనా లాంటి దేశాలకు భారీ టారిఫ్ ప్రమాదం పొంచి ఉన్నది. రష్యా వద్ద ఇంధనం, గ్యాస్ కొనుగోలు చేస్తున్న దేశాలపై సుమారు వంద శాతం వరకు అమెరికా టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. రష్యా వద్ద ఆయిల్ కొనడం వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, దీని వల్ల ఆ దేశం ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు అమెరికా భావిస్తున్నది. ఈ నేపథ్యంలో రష్యా మీద ఆధారపడే దేశాలకు షాక్ ఇవ్వాలని ట్రంప్ సర్కారు ఆలోచిస్తున్నది.దివంగత రిపబ్లికన్ సేనేటర్ లిండ్సే ఓ గ్రహమ్ పేరు మీద ఆ బిల్లను సేనేట్‌లో పాస్ చేశారు. 86-11 ఓట్ల తేడాతో ఆ బిల్లు ఓకే అయ్యింది. రష్యాపై ఆర్థిక వత్తిడి తేవాలన్న ఉద్దేశంతో ఈ బిల్లును రూపొందించారు. మాస్కోతో ఇంధన వాణిజ్యం నిర్వహిస్తున్న దేశాలను టార్గెట్ చేయాలని అమెరికా భావిస్తున్నది. ఈ బిల్లు ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా దగ్గర ఆయిల్ కొనే దేశాలపై వంద శాతం టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. ఇండియా, చైనాతో పాటు మొత్తం 5 కీలక దేశాలపై ఆ ప్రభావం పడనున్నది.

# సవాళ్లే అవకాశాలుగా మారుతాయి నేర్చుకునే వాడు గెలుస్తాడు

ప్రపంచం, సాంకేతికత వేగంగా మారుతున్నాయని, ఎవరైతే నిరంతరం నేర్చుకుంటారో వారే విజయం సాధిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యువత నిత్య విద్యార్థుల్లాగా ఉంటూ, ఏదో ఒకటి తెలుసుకోవాలనే ఉత్సుకతను ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉన్నవారికి, అవే అవకాశాలుగా మారుతాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోందని, యువత కోసం కొత్త రంగాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. దిల్లీ ఐఐటీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు.ఐఐటీ దిల్లీలో ప్రారంభించిన కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు సెమీకండక్టర్ల రంగంలో భారత్ సత్తాను కొందరు శంకించారని, అయితే ఇప్పుడు తొలి సెమీకండక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు అడుగుపెడుతున్నారు. నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ కూడా అనుక్షణం మారుతోంది. దీని వెనుక ఉన్న అతిపెద్ద శక్తి టెక్నాలజీ వేగం.



రానున్న 20 నుంచి 30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందని ఈరోజు ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ , మార్పుల పర్వం వచ్చినప్పుడల్లా సవాళ్లు కూడా వస్తుంటాయి. అలాగే కొత్త అవకాశాలు కూడా పుట్టుకొస్తాయి. ప్రపంచం మారుతుంది, టెక్నాలజీ మారుతుంది, పరిశ్రమలు మారుతాయి, వృత్తులు కూడా మారుతాయి. కానీ వీటన్నింటి మధ్య నా మాట ఒకటి గుర్తుంచుకోండి. ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే గెలుస్తారు. జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండి, వికసిత్ భారత్ కోసం విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలి. కొత్త సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఎవరికైతే ఉంటుందో, ఆ సవాళ్లే వారికి అవకాశాలుగా మారుతాయి.' "వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర'వికసిత్ భారత్' సాకారం చేయడంలో యువత తీసుకునే నిర్ణయాలే కీలక పాత్ర పోషిస్తాయని మోదీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పురోగమిస్తున్నందున ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, అధికార సమతుల్యత నిరంతరం మారుతున్నాయని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన అవసరమని పిలుపునిచ్చారు. ప్రతి తరానికి కొన్ని సవాళ్లు, జాతీయ బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులు తమ జీవితంలో రానున్న 35 ఏళ్లలో తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువ శక్తి తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుంది, దేశ అవసరాలను ఎలా తీరుస్తుందనే కోణంలో ఉండాలని సూచించారు.

# మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు రాహుల్

మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని



స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు. దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న విగిపోయింది.


## శిరోమణి అకాలీ దళ్ సంచలన నిర్ణయం




**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీని ఇటీవల కలిసిన శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కీలక ప్రకటన చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించే నిష్పక్షపాత, న్యాయమైన నియోజకవర్గాల పునర్విభజన జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే అన్ని రాష్ట్రాల్లో సీట్లను ఏకరీతిగా 50 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను సుఖ్‌బీర్ సింగ్ బాదల్ సమర్థించారు.మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను తక్షణమే చేపట్టాలని శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు పేర్కొన్నారు. తమ పార్టీ సిక్కుల బోధనల నుంచి స్ఫూర్తి పొందిందని.. మహిళల గౌరవం, సమానత్వం, సమాన హక్కుల కోసం సిక్కు గురువులు పోరాడారని చెప్పారు. శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ సభలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా ఇప్పటికే తమ పార్టీ అందరికీ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రవేశపెడతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో ప్రధాని మోదీతో భేటీ అనంతరం డీలిమిటేషన్‌కు సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మద్దతు ప్రకటించడంతో రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా, లోక్‌సభలో శిరోమణి అకాలీ దళ్ పార్టీకి ఒక స్థానం ఉంది.


# తుంగభద్రకు పోటెత్తిన వరద

**బళ్లారి(బెంగళూరు):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో తుంగభద్ర జలాశయానికి వరద పోటెత్తుతోంది. గత ఏడాదితో పోలిస్తే జలాశయానికి వస్తున్న ప్రవాహం దాదాపు రెట్టింపు కావడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తోంది. ఎగువున ఉన్న తుంగడ్యామ్ నుంచి సుమారు 26,980 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో తుంగభద్ర డ్యామ్‌లోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. టీబీ బోర్డు అధికారులు తెలిపిన వివరాల మేరకు గత 24 గంటల వ్యవధిలో డ్యామ్‌లోకి సగటున 47,559 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా, నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 1622.55 అడుగులకు చేరుకుంది.గత ఏడాది ఆగస్టు 7 నాటకి జలాశయంలోకి కేవలం 2,54,033 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే



ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. వరద ఉధృతి పెరిగినప్పటికీ మొత్తం నీటి నిల్వ పరంగా చూస్తే గత ఏడాదితో పోలిస్తే ఇంకా వెనకంజలోనే ఉన్నా డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 68.776 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. గత ఏడాది ఇదే రోజు 80.003 నీరు ఉండడం గమనార్హం.

# జార్ఖండ్‌లో విద్యార్థుల ఆందోళనలు.. సానుకూలంగా ప్రభుత్వ రెండో దఫా చర్చలు

**రాంచీ:** ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు జార్ఖండ్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఓసారి వారితో చర్చలు జరపగా.. తాజాగా శనివారం రెండో దఫా చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలు సహా పలు అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. చర్చల అనంతరం మాట్లాడిన విద్యార్థులు.. ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. అయితే, తమ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం



తీసుకుంటుందోనని ఎదురుచూస్తున్నట్లు నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు పేర్కొన్నారు. కాగా, జార్ఖండ్‌లో ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీక్ ఘటనలకు నిరసనగా విద్యార్థులు 15 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో నిరసన దీక్షలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమి షన్ , జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహి ంచిన పలు పోటీ పరీక్షల్లో భారీగా అవకత వకలు జరిగాయని ఈ సందర్భంగా వారు ఆరోపిస్తున్నారు. 14వ జేపీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష పేపర్లతో పాటు అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లు లీక్ కావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నమోదైన పేపర్ లీక్ కేసులపై సీఐడీ విచారణ సక్రమంగా జరగడం లేదని, నామమాత్రంగానే దర్యాప్తు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా 14వ జేపీఎస్‌సీ కంబైన్డ్ ప్రిలిమినరీ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, గత ఏడేళ్లుగా జేపీఎస్‌సీ, జేఎస్ఎస్‌సీ ద్వారా నిర్వహించిన అన్ని నియామక పరీక్షలపై సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. పరీక్షా విధానంలో మరింత పారదర్శకత తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకు ఓఎంఆర్ షీట్లలో ఐదో ఆప్షన్‌గా అనే ఎంపికను చేర్చాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# సంపాదకీయం



## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఎ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్ధతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్ధం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ ఘూవత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ...

ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమం లో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది ముమ్మం దు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

# అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

**• అరుణాచల్ మ్యాప్‌ను విడుదల చేసిన భారత్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్8:** భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది. పర్వత ప్రాంతాలైన జో లా, రిజా లా, పుకుర్ లాతో పాటు బిసా గ్రామం కూడా కొత్త లిస్టులో ఉన్నది. హై ఆల్టిట్యూడ్ పాసేజ్‌లో థాగ్ లా ఉన్నది. 1962లో ఇదే ప్రాంతంలో భారత్, చైనా మధ్య ఘర్షణ జరిగింది. ప్రస్తుతం ఈ ప్రాంతాన్ని కూడా అధికారికంగా మ్యాప్‌లో గుర్తించారు. చాంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న జైరాంపూర్‌ను కూడా లిస్టులో పెట్టారు. సాంబో సరోవర్, బారా కుందన్, చోటా కుందన్, దాన్ బారి, ప్రిత్‌నగర్, తెరిత్నగర్, రామ్‌నగర్, జశ్వంత్ ఘర్, సాగర్, పద్మ, జ్యోతినగర్, బైసాకి ప్రాంతాలు కొత్త లిస్టులో ఉన్నాయి. షేర్ ఏ తప్పా స్మారకం, చోటా రూపక్, బారా రూపక్, శివాజీ నగర్, సున్పురా, కమలాంగ్ నగర్, కమలాంగ్ సాంక్చురీ, బుద్ధామందిర్ కూడా జాబితాలో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశాన్ని .. జాంగ్‌నాన్ అని చైనా పిలుస్తున్నది.

# సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్

**• దేశీయంగా ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంలో కేంద్రం • ఇంధన అవసరాలు తీర్చుకునేలా ప్రణాళికలు**

**న్యూఢిల్లీ,ఆగస్ట్8:** దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో సీఎన్‌జీలో కూడా బయోగ్యాస్‌ను మిళితం చేసి వినియోగదారులకు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర మంత్రివర్గం రూ.23,731 కోట్ల వ్యయంతో గోబర్ధన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశీయంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని పెంచడంతో పాటు, దిగుమతి చేసుకునే సహజ వాయువుపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం. గోబర్ధన్ అంటే సేంద్రియ గ్యాస్. ఈ పథకాన్ని 2027 నుంచి 2036 ఆర్థిక సంవత్సరాల మధ్య అమలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా పెంచడం, ఆ గ్యాస్‌ను సీఎన్‌జీ నెట్‌వర్క్‌లో వినియోగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కంప్రెస్డ్ బయోగ్యాస్ ను పశువుల పేడ, పంట అవశేషాలు, పురపాలక వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, చెరకు కర్మాగారాల వ్యర్థాలు వంటి సేంద్రీయ పదార్థాల నుంచి ఉత్పత్తి చేస్తారు. శుద్ధి పక్రియ అనంతరం ఈ



గ్యాస్ రసాయనికంగా సహజ వాయువుకు చాలా దగ్గరగా ఉంటుంది. అందువల్ల ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ, పీఎన్‌జీ పంపిణీ వ్యవస్థల ద్వారానే దీన్ని సరఫరా చేయవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిఎన్‌జి కార్ల యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బయో-గ్యాస్ రసాయనిక లక్షణాలు సహజ వాయువుకు సమానంగా ఉండటంతో వాహనాల్లో ఎలాంటి ఇంజిన్ మార్పులు లేదా హార్డ్‌వేర్ అప్‌గ్రేడ్ అవసరం ఉండదు. పెట్రోల్‌లో ఇ20 వినియోగానికి ప్రత్యేక ఇంజిన్ అవసరమైనట్లు గా, బయో-అఔఉ విషయంలో అలాంటి నిబంధనలు ఉండవు. ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం నగర గ్యాస్ పంపిణీ సంస్థలకు బయోగ్యాస్ మిశ్రమం తప్పనిసరి కానుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో 3 శాతం బయోగ్యాస్ మిశ్రమంతో ప్రారంభించి, 2027-28లో 4 శాతానికి, 2028-29 నుంచి 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. పథకం అమలుతో దేశీయంగా బయో-గ్యాస్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే దశాబ్దంలో బయోగ్యాస్ ఉత్పత్తి దాదాపు 10 రెట్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో విదేశాల నుంచి సహజ వాయువు దిగుమతులపై ఆధారపడటం తగ్గి, దేశ విదేశీ మారక వ్యయాన్ని కూడా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ÷ింద్రీయ వ్యర్థాలను వినియోగించి ఇంధనం ఉత్పత్తి చేయడం వల్ల వ్యర్థాల నిర్వహణ మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం కూడా తగ్గే అవకాశం ఉంది. అదే సమయంలో రైతులకు పంట అవశేషాలు, పశువుల పేడ వంటి వనరుల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశాలు కూడా ఈ పథకం ద్వారా ఏర్పడనున్నాయి. దేశంలో స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా గోబర్ధన్ పథకం కీలక అడుగుగా భావిస్తున్నారు.

# ఎంతోకాలం యుద్ధంతో తీవ్ర నష్టం



**• ఇరాన్ యుద్ధం నుంచి బయటపడడమే మేలు**

**• ట్రంప్‌నకు జనరల్ డాన్ కేన్ సహా ఇచ్చినట్లు ప్రచారం**

**వాషింగ్టన్,ఆగస్ట్8:** గత ఐదు నెలలుగా ఇరాన్‌తో సాగిస్తోన్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు తరిగిపోతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలని స్వదేశంలో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే అగ్రరాజ్య జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ ట్రంప్కార్యవర్గానికి కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నుంచి ఇకనైనా బయటపడాలని.. లేదంటే ప్రతికూల ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధం స్వల్పకాలికంగా ఉండాల్సింది. ఇప్పటికే అది ఆ దశను దాటేసింది. పశ్చిమాసియలో ఘర్షణలు తీవ్రతరం చేయడానికి మనకు అందుబాటులో ఉన్న సైనిక చర్యలు ప్రతికూల ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. కేవలం వైమానిక శక్తితోనే నిర్దేశిత లక్ష్యాలను మనం సాధించలేం. అందుకే ఇకనైనా, ఈ యుద్ధం నుంచి బయటకు వచ్చే మార్గాలను అన్వేషించాలని ట్రంప్ సలహాదారులకు డాన్ కేన్ ప్రైవేటుగా చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే విషయం గురించి ఆయన పలువురు క్యాబినెట్ అధికారులు, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తోనూ చర్చలు జరిపారట. ఇరాన్‌లో భూతల దాడులకు విముఖత చూపుతోన్న అధ్యక్షుడు ట్రంప్.. దానికి బదులుగా వైమానిక దాడులను మరింతగా పెంచుతామని ఇటీవల కాలంలో పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. ఈ హెచ్చరికలతో ఇరాన్‌ను ఒప్పందానికి తీసుకురావొచ్చని ఆయన విశ్వసిస్తున్నారు. అయితే, సుదీర్ఘకాలంగా వైమానిక దాడులు చేపడుతుండటంతో అగ్రరాజ్య ఆయుధ నిల్వలు భారీగా తగ్గిపోతు న్నాయి. ఇప్పటికే 80 శాతం మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ ఇంటర్‌సెప్టర్లు, దాదాపు సగం పేట్రియాట్ క్షిపణులు కరిగిపోయినట్లు ఇటీవల కథనాలు వచ్చాయి. అయితే, వీటిని ట్రంప్ కొట్టిపారేశారు. తమ వద్ద పెద్ద ఎత్తున ఆయుధ నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు.



# మళ్లీ బంగారం ధరల పరుగు

**హైదరాబాద్,ఆగస్ట్8:** గత కొద్దిరోజుల నుంచి బంగారం ధరలు మళ్లీ వరుసగా పెరుగుతూ పోతున్నాయి. కూడా బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1090 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 1000 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 820 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,52,350 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,39,650 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,14,260 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

ఆదివారం, ఆగస్టు 09, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కలలో స్వామివారి సాక్షాత్కారం- శ్రీనివాస మంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారో తెలుసా?



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అతి ప్రాచీన ఉత్సవమైన సాక్షాత్కార వైభవోత్సవాలు జులై 17 నుంచి జూలై 19 వరకు వైభవంగా జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, స్నపన తిరుమంజనం, వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అసలు సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏంటి, ఈ ఉత్సవాల విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏమిటి?

పూర్వం ఒక అర్చకుడి కలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు సాక్షాత్కరించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేసి పూజలు నిర్వహించాల్సిందిగా ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతుంది. స్వామివారు సాక్షాత్కరించిన ఆ పవిత్రమైన రోజును పురస్కరించుకుని ఏటా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

## సాక్షాత్కార వైభవోత్సవాలు ఎప్పుడు?

జూలై 17, శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 19, ఆదివారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఏ రోజు ఎలాంటి సేవలు, ఉత్సవాలు జరగనున్నాయి చూద్దాం.
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభంశ్రీనివాస మంగాపురంలో మూడు రోజుల పాటు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జులై 14, మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగుతుంది. తిరిగి మధ్యాహ్నం 12.30 నుంచి భక్తులను యధావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.జూలై 20వ తేదీ ఉదయం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర జరుగుతుంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య పార్వేట ఉత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆస్థానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస మంగాపురం క్షేత్రం గురించి కొన్ని ముఖ్య విషయాలు ప్రస్తావించుకుందాం.

## బుగ్గన చుక్కతో నిత్యపెళ్లికొడుకుగా

సహజంగానే శ్రీ వేంకటేశ్వరస్వామి మహా సౌందర్యవంతుడు. మనోహరమైన ఆయన మూలమూర్తిని చూడగానే మనసు పులకించి పోతుంటుంది. శ్రీనివాసుడు అలంకారప్రియుడు కావడం వల్ల, వివిధ రకాల పూలమాలికలతోను అనేక రకాల ఆభరణాలతోను కనువిందు చేస్తుంటాడు. ఇక పూలమాలికలు ఆభరణాలతో పాటు బుగ్గన చుక్క గల వేంకటేశ్వరుడు ఒక్క శ్రీనివాస మంగాపురంలోనే దర్శనమిస్తూ ఉంటాడు.

## పురాణ ప్రాశస్త్యం

చారిత్రక నేపథ్యం గల శ్రీనివాస మంగాపురం క్షేత్రం తిరుపతి సమీపంలో విలసిల్లుతోంది. కొత్త పెళ్లి కొడుకుగా ఆ వైకుంఠనాథుడిని దర్శించి తరించి పోయే మహద్భాగ్యం భక్తులకు ఒక్క ఈ క్షేత్రంలోనే కలుగుతుంది. ఇక కొత్త పెళ్లి కూతురైన అమ్మవారు ఆయన వక్షస్థలంలోనే కొలువై మురిసిపోతుంటుంది. అమ్మవారికి చీరసారెలు పెట్టి, ఇక్కడి నుంచే పుట్టింటి వారు తిరుమలకు సాగనంపినట్టు తెలుస్తోంది. అందుకే ఈ క్షేత్ర సందర్శనకు వచ్చిన వారు ఇక్కడి పవిత్రమైన నేలను కళ్లకు అద్దుకుని పులకించిపోతారు.

## సుందరమూర్తి

వేంకటేశ్వరస్వామి ఎంతటి అందగాడు అనే విషయం శ్రీనివాసమంగాపురంలో మూలమూర్తిని చూస్తే తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోన్న ఈ క్షేత్రంలో గర్భాలయం నిండుగా నిలువెత్తు రూపంలో కనిపించే ఈ స్వామివారిని దర్శించడం మరపురాని అనుభూతి. ఆలయ ప్రాంగణంలో విశాలమైన పుష్కరిణి, స్వామివారిని ఊరేగించే రథం కనిపిస్తుంటాయి. ఇక ఎత్తయిన రాజగోపురం, పొడవైన ప్రాకారాలు, ప్రాకార మంటపాలు ఆలయ వైభవాన్ని ఉంటాయి.

## స్థలపురాణం

ఆలయ నిర్మాణం స్వామి వారి పట్ల ఆనాటి రాజులకు గల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటుంది. స్వామివారు అమ్మవారిని వివాహం చేసుకుని తిరుమల కొండకు వెళుతూ ఇక్కడ కొంతకాలం పాటు విడిది చేసినట్టుగా స్థలపురాణం చెబుతోంది. ఆ సమయంలో ఇంద్రాది దేవతలు మహర్షులు ఈ క్షేత్రానికి వచ్చి శ్రీనివాసుని సేవించుకునేవారంట! ఆ తరువాత శ్రీవారు అమ్మవారిని వెంటబెట్టుకుని తిరుమల కొండపైకి చేరుకున్నాడు.

## నూతన దంపతులు దర్శించాల్సిన క్షేత్రం

శ్రీనివాసుడు, పద్మావతి దేవి నూతన దంపతులుగా విడిది చేసినందున ఆనాటి నుంచి ఈనాటి వరకూ నూతన దంపతులు ముందుగా ఈ క్షేత్రానికి వచ్చి ఇక్కడి వేంకటేశ్వరుడిని అలమేలుమంగమ్మను దర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందుతుంటారు. ఆ తరువాతనే తిరుమల కొండపైకి చేరుకుంటూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన సంతాన సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో వైవాహిక జీవితం సాగిపోతుందని భక్తుల విశ్వాసం.మనం కూడా శ్రీనివాస మంగాపురంలో జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను తిలకించడానికి తరలి వెళ్దాం. శ్రీనివాసుని సకల శుభాలు పొందుదాం.

# మీ భర్తలో ఈ లక్షణాలు ఉన్నాయా? - జీవితాంతం వదులుకోవద్దట!



ప్రేమైనా, పెళ్లైనా.. నచ్చితే ముందుకెళ్లడం, నచ్చకపోతే విడిపోవడం ఈ తరం జంటలకు కామనైపోయింది. అయితే, ఇలా విడిపోయే క్రమంలో ఒకరి కోసం మరొకరు చేసిన మంచి పనులు, త్యాగాలు సైతం గుర్తుకు రావు. వాస్తవానికి, ఇలా ఆఖరి మెట్టు దిగే ముందు ఒక్కసారి వాటికి గుర్తుకు తెచ్చుకుంటే చాలా వరకు బ్రేకప్? లేదా విడాకులు తగ్గుతాయంటున్నారు నిపుణులు. భాగస్వామిలోని ఈ సానుకూలతల్ని అంగీకరించి.. కుదిరితే వారు చేసిన పొరపాట్లను క్షమించగలిగితే బంధాన్ని నిలుపుకోవచ్చని చెబుతున్నారు.
అంతకన్నా కావాల్సిందేముంది? : ప్రతి భర్త విజయం వెనుక భార్య ఉన్నట్లే.. ప్రతి భార్య విజయంలో భర్తదీ కీలక పాత్ర ఉంటుందట. ఈ క్రమంలో ఇంటా, బయటా వారు అందించే ప్రోత్సాహమే పరోక్షంగా భార్య ఉన్నతికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, అందరూ ఇలాగే ఉండాలనేమీ లేదట. కొందరు భార్య మాటలకు, వారు తీసుకునే నిర్ణయాలకు తగిన గౌరవం ఇవ్వకపోవచ్చట. మరికొందరు కెరీర్ పరంగానూ వారిని నిరుత్సాహపరచచ్చట. ఈ క్రమంలో మిమ్మల్ని ప్రతి విషయంలో ప్రోత్సహించే వ్యక్తి తోడుగా ఉన్నంత వరకు ఇక మీకు తిరుగుండదంటున్నారు నిపుణులు. అందుకే, పరిస్థితులు ఎలా ఉన్నా సరే, ఇలాంటి భర్తని వదులుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు. కోపాన్ని ఆపుకోలేక పిల్లలను కొడుతున్నారా? - ఇలా ట్రై చేయండి!
నువ్వు- నేను ఒకటే : "భార్యాభర్తలిద్దరూ ప్రతి విషయంలో సమానమే" అంటే కొంతమంది ఒప్పుకోరు. వారి కంటే తమ భాగస్వామి ఓ మెట్టు కిందే ఉండాలని, ఉద్యోగం చేసినా సంపాదనలోనూ తానే ఓ మెట్టు పైనుండాలని అనుకునే వారూ ఉంటారట. ఇలాంటి దంపతుల్లో సఖ్యత లేదా మానసిక ప్రశాంతత లోపిస్తుందంటున్నారు నిపుణులు. ఇదే వారి మధ్య గొడవలకు దారి తీస్తుందని చెబుతున్నారు. ఒకవేళ భార్యలు సర్దుకుపోయినా చాలామంది భర్తలు వారిపై అధిపత్యం ప్రదర్శిస్తుంటారట. ఇదిలా ఉంటే.. ప్రతి విషయంలోనూ భార్య తనతో సమానమేనన్న ధోరణి కొంతమంది భర్తల్లో కనిపిస్తుంటుందని తెలియజేస్తున్నారు. అలాంటి వారు ఇంటా - బయటా తన భార్యకు అన్ని విషయాల్లో తోడ్పటునందిస్తారని వివరిస్తున్నారు. ఈ పని భార్యలే చేయాలి.. ఇది పురుషులు చేయకూడదన్న నియమాలేవీ వారికి ఉండవట. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది మహిళలు.. తాము ఈ స్థాయికి చేరుకోవడానికి తమ భర్త అందించిన ప్రోత్సాహం, సమానత్వం కూడా ఓ కారణమని చెప్పడం చూస్తుంటాం. కాబట్టి, మీ భాగస్వామి కూడా ఎలాంటి భేషజాల్లేకుండా ఇలాంటి సమానత్వం చూపిస్తే.. మీరు అదృష్టవంతులన్నట్లే!నేనున్నాననీ.. నీకేం కాదనీ! : పెళ్లిలో వధూవరులు ఒకరికొకరు ప్రమాణాలు చేసుకోవడం అందరికీ తెలిసిందే! సుఖదుఃఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉంటానని ప్రమాణం చేసుకోవడం కూడా వీటిలో ఒకటి. అయితే, పెళ్లైన కొత్తలో కొన్నాళ్లు దీన్ని పాటించినా.. ఆ తర్వాత మాత్రం దీన్ని పూర్తిగా పక్కన పెట్టేసే వారూ లేకపోలేదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో భాగస్వామి సంతోషాల్లో పాలుపంచుకొని.. తనకు కష్టం వచ్చినప్పుడు వదిలేసే వారు కొందరుంటారట. వాస్తవానికి, ఇలాంటి వాళ్లు తోడుగా ఉన్నా లేకపోయినా ఒక్కటే అనిపిస్తుంటుందట. ఈ లోటే అనుబంధాలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, మీ భర్త ఇందుకు భిన్నం అని మీరు అనుకుంటే.. 'సంతోషాల్లో తోడున్నట్లే బాధల్లోనూ ఓదార్పునిస్తాడు. తానున్నానన్న భరోసా కల్పిస్తాడని' మీరు అనుకుంటే.. ఇలాంటి మంచి మనిషిని వదులుకోవద్దని సూచిస్తున్నారు.మిమ్మల్ని మీరుగా : పెళ్లయ్యాక తమ భాగస్వామి తమకు నచ్చినట్లుగా మారాలని చాలామంది అనుకుంటారు. అయితే, అవి ఎలాంటి మార్పులు అనేవే ఇక్కడ ముఖ్యమట. మిమ్మల్ని కట్టడి చేస్తున్నారా? లేదంటే మీ మంచికే ఆ మార్పు కోరుకుంటున్నారా? అనేది ఆలోచించుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వ్యక్తిగతంగా- ఆర్థికంగా- వృత్తిపరంగా మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరిగ్గా లేకపోతే సరిచేయడం కూడా మంచిదే! ఇలా మీకు తెలిసో, తెలియకో తప్పటడుగులు వేయకుండా జాగ్రత్త పడుతున్నారంటే.. మీ భర్తకు మీరంటే ఎంత ప్రేమో అర్థం చేసుకోవాలంటున్నారు నిపుణులు.ఇలా భార్యలే కాదు, భర్తలూ తమ భాగస్వామి మంచి మనసును అర్థం చేసుకోవాలట. ప్రతి విషయంలోనూ ప్రోత్సాహం అందించడం, వారితో పాటు ఇంటి బాధ్యతల్ని-వృత్తి బాధ్యతల్ని సమానంగా పంచుకోవడం, మీకంటూ కొన్ని విషయాల్లో ప్రైవసీ కల్పించడం, మిమ్మల్ని అమితంగా ప్రేమించడం.. ఇలాంటి వారిని అసలు విడిపెట్టవద్దని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తమ జీవితాలను బ్యాలన్స్ చేసుకునే క్రమంలో ఇద్దరూ ఒకరికొకరు సహకరించుకుంటే.. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా ఆ సంసార నావ సాఫీగా ముందుకు సాగిపోతుందని పేర్కొంటున్నారు.

# శయనముద్రలో దర్శనమిచ్చే వేంకటేశ్వరస్వామి- ఆ ఆలయం విశేషాలు ఇవే!



వేంకటేశ్వరస్వామి కొండలపైనే ఎక్కువగా ఆవిర్భవిస్తూ ఉంటాడు. అయితే ఎక్కడ వెలసినా స్వామి విగ్రహం మాత్రం స్థానక మూర్తిగానే అంటే నిలుచున్న భంగిమలోనే దర్శనమిస్తుంది. కానీ ఒక క్షేత్రంలో వెలసిన వేంకటేశ్వర స్వామి చాలా ప్రత్యేకం. ఇక్కడ స్వామి శయనముద్రలో దర్శనమివ్వడం విశేషం. ఈ అరుదైన ఆలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

శయనముద్రలో శ్రీనివాసుడు

సహజంగా వేంకటేశ్వరస్వామి ప్రకృతి ప్రేమికుడిగా కనిపిస్తాడు. ఎందుకంటే స్వామి ఎప్పుడు పచ్చని కొండలపైనే ఎక్కువగా ఆవిర్భవిస్తూ ఉంటాడు. అలా స్వామివారు తిరుమల కాకుండా కొండపై వెలసిన మరో క్షేత్రమే 'అమ్మపేట'. ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలో ఉండే అమ్మపేట క్షేత్రంలో శ్రీనివాసుడు శయనముద్రలో కొండపై వెలసి భక్తులను అనుగ్రహిస్తున్నాడు. ఈ గ్రామంలోకి ప్రవేశించగానే దూరంగా కొండపై వెలసిన ఆలయం కనిపిస్తుంది.

అతి పెద్ద బండరాళ్ల సముదాయం

సాధారణంగా కొండ అంటే కొన్ని చిన్న చిన్న బండరాళ్ల సముదాయంగా ఉంటుంది. కానీ అమ్మపేటలో మాత్రం అతి పెద్ద బండరాళ్లు దర్శనమిస్తాయి. ఒకే చోట నిలుచుని ఒక బండరాయిని పూర్తిగా చూడలేం అంటే అవి ఎంత పెద్ద బండరాళ్లో అర్థం చేసుకోవచ్చు.

బండరాళ్ల నడుమ వెలసిన కోనేటిరాయడు

కొండపై భాగంలో ఒక పెద్ద బండరాయి వేదికగా, మరో పెద్ద బండరాయి పైకప్పుగా ఉంటే ఆ రెండింటి మధ్యలో వేంకటేశ్వరస్వామి శయనముద్రలో వెలసి ఉండడం విశేషం. ఇక్కడ వేంకటేశ్వర స్వామి వెలిగొండ వేంకటేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. ఈ స్వామి స్వయంభువు అని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

స్థల పురాణం

కొన్ని వందల సంవత్సరాల క్రితం స్వామివారు ఒక భక్తుడికి స్వప్నంలో దర్శనమిచ్చి తన ఉనికిని తెలిపి, తానున్న ప్రదేశం ఆనవాళ్లను తెలియజేశాడంట! అలా ఇక్కడ స్వామివారు వెలుగులోకి వచ్చినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

పురాణ ప్రాశస్త్యం

రామాయణం ప్రకారం సీతారాములు భద్రాచలం వెళ్తూ మార్గమధ్యంలో ఈ ప్రదేశంలో కొంతసేపు విశ్రమించారని తెలుస్తోంది. ఇందుకు నిదర్శనంగా ఇక్కడ సీతమ్మవారి పాదముద్రలు కూడా చూడవచ్చు. సీతమ్మ వారి పాదస్పర్శతో పునీతమైన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి 'అమ్మపేట' అని పేరు వచ్చిందని స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

ఆలయ విశేషాలు

కొండపైకి చేరుకోవడానికి మెట్ల మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. మెట్లు ఎక్కేటప్పుడు రెండువైపులా ఆధారం కోసం ఎవరో పేర్చినట్లుగా బండరాళ్లు ఉండడం విశేషం. ఇది భగవంతుని లీలావిశేషమే అని స్థానికులు భక్తిపారవశ్యంతో చెబుతారు. చుట్టూ పంట పొలాల మధ్య ఎవరో తెచ్చి పెట్టినట్లుగా ఉండే ఈ కొండ ప్రత్యేకంగా ఉంటుంది. దూరం నుంచి పరిశీలనగా చూస్తే ఈ కొండ ఏనుగు ఆకారంలో ఉంటుంది. సరిగ్గా ఏనుగు తల పైభాగంలో వేంకటేశ్వర స్వామి ఆలయం వెలసి ఉండడం విశేషం. శ్రీనివాసుని శిరస్సున మోస్తున్న గజేంద్రుని వలే ఈ కొండ దర్శనమిస్తుంది.

శయనముద్రలో శ్రీనివాసుడు

కొండపై రెండు బండరాళ్ల మధ్యలో ఉన్న గర్భాలయంలో వేంకటేశ్వర స్వామి శయన భంగిమలో దర్శనమిస్తాడు. అలసిపోయి సేదదీరుతున్నట్టుగా ఈ స్వామి కనిపిస్తాడు. అనంతపద్మనాభస్వామి మాదిరిగా వేంకటేశ్వరస్వామి వెల్లకిల పడుకుని ఉండటం ఇక్కడి విశేషం. శయనముద్రలో ఉన్న వేంకటేశ్వర స్వామి మూర్తి 6 అడుగులకు పైనే ఉంటుంది. రెండు కొండరాళ్ల మధ్య వెలసిన స్వామిని దర్శించుకోవాలంటే భక్తులు వంగుతూ లోపలకు వెళ్లాల్సి ఉంటుంది. అర్చక స్వాములు కూడా బండరాళ్ల మధ్యలో నుంచి దూరి వెళ్లి నిత్యపూజలు నిర్వహిస్తుంటారు. అయితే స్వామివారు శయనించిన ప్రదేశం మాత్రం ఇరుకుగా లేకుండా విశాలంగా ఉంటుంది. తులసి మాలలతో స్వామి వారికి నిత్యం చేసే అలంకారం మనోహరంగా ఉంటుంది.

శ్రీనివాసుని విహారం కోసం విమానం

ఈ కొండ పైభాగంలో ఒక వైపున పొడవైన బండరాయి 'విమానం' ఆకారంలో కనిపిస్తుంది. దీనిపైనే స్వామివారు ముల్లోకాలు విహరిస్తూ ఉంటారని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇతర విశేషాలు

కొండ దిగువున స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించే మండపం ఉంటుంది. మరోవైపు స్వామి పుష్కరిణి ఉంటుంది. స్వామి వారి పూజలకు, అభిషేకాలకు ఈ తీర్థ జలాన్నే వినియోగిస్తారు.


పూజోత్సవాలు

శయన శ్రీనివాసునికి నిత్య నైమిత్తిక పూజలు ఆగమ శాస్త్రానుసారం గా జరుగుతాయి. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు స్వామివారి కళ్యాణం వైభవంగా జరుగుతుంది. అలాగే రథసప్తమి రోజు తిరుమల తరహాలో స్వామివారికి ప్రత్యేక సేవలు జరుగుతాయి. ఈ సమయంలో చుట్టపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామిని దర్శించుకుని ధన్యులవుతారు.

శుభకరం ఈ దర్శనం

అమ్మపేట శయన శ్రీనివాసుని దర్శించుకోవడం వలన సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. మనం కూడా అమ్మపేట శయన శ్రీనివాసుని దర్శించుకుందాం... సకల శుభాలు పొందుదాం. ఓం నమో వేంకటేశాయ!
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న

# రోబోటిక్ రంగంలో గూగుల్ సంచలనం- మనిషి శరీరంలా కదలగల 'జెమిని రోబోటిక్స్ 2'!




రోబోటిక్ రంగంలో గూగుల్ సరికొత్త సంచలనానికి తెరలేపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూా×) రీసెర్చ్ ల్యాబ్ 'గూగుల్ డీప్‌మైండ్' హ్యూమనాయిడ్ (మనిషి రూపం ఉన్న) రోబోల కోసం అత్యంత శక్తివంతమైన మూడు ూా× మోడళ్లను పరిచయం చేసింది. సాధారణంగా ఇరుకైన ప్రదేశాలలో వంగడం, నడవడం, బ్యాలెన్స్ చేసుకోవడం వంటి శారీరక కదలికలు రోబోలకు చాలా క్లిష్టమైన ప్రక్రియలు. అయితే, ఈ 'జెమిని రోబోటిక్స్ 2' మోడళ్లు రోబోల పనితీరును సరికొత్త స్థాయికి తీసుకెళ్తాయని గూగుల్ పేర్కొంది.
గత వెర్షన్లతో పోలిస్తే, ఈ కొత్త ూా× మోడల్ రోబోల పైభాగంతో పాటు పూర్తి శరీర కదలికలను (ఔష్ట్రశీశ్రీవ-ఎశీఎం ఎశీఱశీఅం) అత్యంత కచ్చితత్వంతో నియంత్రించగలదని చెబుతోంది. దీనివల్ల రోబోలు కేవలం చిన్నపాటి పనులకే పరిమితం కాకుండా, వందలాది దశలతో కూడిన క్లిష్టమైన గృహ అవసరాలను సైతం స్వయంచాలకంగా (ూబశీఝవ) పూర్తి చేయగలవని సంస్థ వెల్లడించింది. ఇప్పుడు ఒక్కొక్క మోడల్? గురించి వివరంగా తెలుసుకుందాం రండి. 1. జెమిని రోబోటిక్స్ 2- పూర్తి శరీర కదలికలు: జెమిని రోబోటిక్స్ 2 అనేది ఒక వినూత్నమైన 'విజన్-లాంగ్వేజ్-యాక్షన్ మోడల్. ఇది చూసే దృశ్యాలను నం చెప్పే భాషను ) రోబోట్ కదలికలుగ మారుస్తుంది.పూర్తి నియంత్రణ: ఈ మోడల్ హ్యూమనాయిడ్ రోబోల కాళ్ల నుంచి వేలికొనల వరకు అత్యంత కచ్చితత్వంతో నియంత్రించగలదు.ఉదాహరణకు: 'అప్ట్రానిక్' సంస్థకు చెందిన 'అపోలో 2' రోబోను నియంత్రిస్తున్నప్పుడు.. దానికి "కింది అరలో ఉన్న పచ్చటి డబ్బాలో వాటరింగ్ కాన్ పెట్టు" అని ఆదేశిస్తే చాలు. అది ఆ మాటలను అర్థం చేసుకుని, ఆ పాత్రను చేతిలోకి తీసుకుని, షెల్ఫ్ వైపు నడుచుకుంటూ వెళ్లి, సరిగ్గా ఆ డబ్బాలో ఉంచుతుంది.చాకచక్యం (): అపోలో 2 రోబోకు ఉన్న 5 వేళ్లు, 22-డిగ్రీల ఫ్రీడమ్ కలిగిన చేతులను నియంత్రిస్తూ.. తాడు ముడి వేయడం లేదా జిప్‌లాక్ బ్యాగును సీల్ చేయడం వంటి పనులను కూడా ఇది చేయించగలదు. అలాగే సాధారణ రెండు వేళ్లు ఉన్న గ్రిప్పర్లను ఉపయోగించి వస్తువులను ఒకదాని పక్కన ఒకటి ఖాళీ లేకుండా గట్టిగా అమర్చడం వంటి పనులను కూడా చేయగలదు. 2. 'జెమిని రోబోటిక్స్ జు= 2'- ఆలోచించే శక్తి, భాగస్వామ్యం: ఇది ఒక 'ఎంబోడీడ్ రీజనింగ్' (జు=), 'విజన్ లాంగ్వేజ్ మోడల్' (ూవీ). ఇది ఒక స్వతంత్ర ఏజెంట్‌లా (సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే శక్తితో) పనిచేస్తుంది.నిర్ణయాధికారం: దీని సహాయంతో రోబోలు మనుషులతో మాట్లాడగలవు, భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకోగలవు, కొన్ని నిమిషాల పాటు సాగే వందలాది దశలతో కూడిన క్లిష్టమైన గృహ అవసరాలను సైతం స్వయంచాలకంగా ప్లాన్ చేసుకోగలవు.మల్టీ-రోబోట్ కొలాబరేషన్: రోబోలు ఒక టీమ్‌లా కలిసి పనిచేసే సరికొత్త సామర్థ్యాన్ని ఇది పరిచయం చేసింది. దీనివల్ల వేర్వేరు రకాల రోబోలు పరస్పరం మాట్లాడుకుంటూ, ఒకే రోబోట్ ఒంటరిగా చేయలేని అత్యంత సంక్లిష్టమైన పెద్ద పనులను సైతం కలిసికట్టుగా పూర్తి చేయగలవు. 3. 'జెమిని రోబోటిక్స్ ఆన్-డివైస్ 2'- లోకల్ రన్నింగ్: ఇది రోబోటిక్ పరికరాలపై నేరుగా () రన్ అవ్వడానికి ఆప్టిమైజ్ చేసిన గూగుల్ అత్యంత సమర్థవంతమైన మోడల్.ఇంటర్నెట్ అవసరం లేదు: రోబోలు ఎటువంటి ఇంటర్నెట్ కనెక్టివిటీ లేదా నెట్‌వర్క్ ఆలస్యం లేకుండా వేగంగా పనిచేయాల్సిన పరిస్థితుల్లో ఇది ఎంతో సహాయపడుతుంది.త్వరగా అలవాటు పడటం: జెమిని రోబోటిక్స్ 1.5 లోని "మోషన్ ట్రాన్స్ఫర్" (కదలికలను బదిలీ చేసే) సాంకేతికత ఆధారంగా దీన్ని రూపొందించారు. దీని సహాయంతో, ఈ మోడల్ కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే.. కేవలం 200 కంటే తక్కువ ఉదాహరణల డేటాతో సరికొత్త రోబోల శరీరాలకు సులభంగా అలవాటు పడిపోగలదు. రోబోట్ ఆకారం, దాని సెన్సార్లు, కదలికల పరిధుపరిధులు పూర్తిగా భిన్నంగా ఉన్నప్పటికీ ఇది అద్భుతంగా పనిచేస్తుందని గూగుల్ డీప్‌మైండ్ చెబుతోంది.
ప్రస్తుతానికి ఈ రోబోల కదలికల వేగం ఇంకా పెరగాల్సి ఉన్నప్పటికీ.. మనుషుల స్థాయి కచ్చితత్వాన్ని, వేగాన్ని అందుకోవడానికి తమ పరిశోధనలను మరింత ముందుకు తీసుకెళుతున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇది భవిష్యత్తులో మన దైనందిన జీవితాలను, పారిశ్రామిక రంగాన్ని శాసించే సరికొత్త 'హ్యూమనాయిడ్ విప్లవానికి' నాంది పలకడమే కాకుండా.. రోబోల వాడకాన్ని పూర్తిగా మార్చగలదు.

# కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత

- మంత్రి నారా లోకేష్ గారు నూతన వరవడి
- చదువుపై ఏకాగ్రత కలిగించాలి.
- స్కూలు భవనం, ఎంఈఓ కార్యాలయం ప్రారంభం
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు





**గజపతినగరం, ఆగస్టు 8,**
కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం గజపతినగరం నియోజకవర్గం దత్తిరాజేరు మండల కేంద్రంలో 2 కోట్ల 12 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా బాలికల అప్గ్రేడ్ జూనియర్ కళాశాల భవన సముదాయాన్ని, 53 లక్షల రూపాయలతో నిర్మించిన మండల విద్యాశాఖ అధికారి భవన సముదాయాన్నిమంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే సంకల్పంతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రారంభ సమయంలోనే యూనిఫామ్, షూస్, పుస్తకాలు అందించడంతోపాటు, డొక్కా సీతమ్మ పేరిట నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి సారథ్యంలో నూతన వరవడితో ఒక ప్రణాళిక బద్ధంగా చిన్నారులకు తర్ఫీదును అందించడంతోనే 2025-2026 సంవత్సరంలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సత్తా చాటటం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత కలిగించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కలిగేలా నేర్పరితనంతో, పాఠ్యాంశాలను బోధించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడంతోపాటు తల్లికి వందనం అందజేసి విద్యార్థులను




ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మెరుగైన వసతులు కల్పించడంలో భాగంగా స్కూలు భవనం విద్యా వనరుల కేంద్రం భవనాలు ప్రారంభించటం జరిగిందన్నారు. విద్యార్థులు సైతం చదువుపై ఏకాగ్రతతో ముందుకు సాగాలని, చదువు ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరుచుకోవచ్చని, ప్రణాళికా బద్ధంగా చదువుకుని మంచి భవిష్యత్తును పొందాలని సూచించారు. కస్తూరిబా బాలికలతో పాఠశాల గదులను రిబ్బన్ కట్ చేయించి చిన్నారుల హర్షద్వానాల మధ్య మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు ప్రారంభించారు. విద్యార్థుల బాగోగులు, పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు, భోజనాల రుచి, మౌలిక వసతులు గురించి మంత్రి కొండపల్లి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నూతన భవన ప్రారంభం సందర్భంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు గ్రామ పెద్దలు విద్యార్థులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, మండల పార్టీ అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

- సిసి రోడ్డును ప్రారంభించిన మంత్రి
- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహణ
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు

**గజపతినగరం, ఆగస్టు 8,**
గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు నియోజకవర్గంలోని జామి మండలం వెన్నె గ్రామంలో పర్యటించారు. ఇందులో భాగంగా 75 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల ప్రతులను మంత్రి ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం పనితీరు తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. గ్రామస్తులు ఎంతో ఉత్సాహంతో యువకులు టపాసులు కాలుస్తూ, మహిళలు మంగళ హారతులు ఇస్తూ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పోలిపర్తి స్వామి నాయుడు, వర్రీ రమణ, ధనియాల పైడిరాజు, బండారు సాయిలక్ష్మి, కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీడీసీ ఆధ్వర్యంలో విజయవాడ - వాడపల్లి- విజయవాడ ఒక రోజుటూర్ ప్యాకేజీ ప్రారంభం.







**విజయవాడ:** జండా ఊపి ప్రారంభించిన ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ
రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విజయవాడ- వాడపల్లి - విజయవాడ వాహన బస్సును శనివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ కేంద్రం వద్ద ఏపీటీడీసీ జనరల్ మేనేజర్ టి.ఎస్.వి. నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. భక్తులకు, పర్యాటకులకు అధునాతన సౌకర్యవంతమైన రవాణా, ఆహార వసతులతో ప్రణాళికాబద్ధమైన తీర్థయాత్ర అనుభవాన్ని అందించటంలో భాగంగా ప్యాకేజీని రూపకల్పన చేసినట్లు ఆయన అన్నారు. ప్రతీ శనివారం ఉదయం 4 గంటలకు ప్రారంభమై రాత్రి 7 గంటలకు తిరిగి విజయవాడ చేరుకుంటామన్నారు.ప్యాకేజీ ధర పెద్దలకు రూ. 1,160/-, పిల్లలకు రూ. 1,000/- గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రుసుములో సౌకర్యవంత బస్సు రవాణా ఛార్జీలతో పాటు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతి కలిగి ఉంటాయని అన్నారు. ఆలయ దర్శనం టికెట్ ఛార్జీలను పర్యాటకులే స్వయంగా భరించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలనుకునే భక్తులు మరియు పర్యాటకులు షిషి.ఖజ్ౌఎ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా విజయవాడ బందర్ రోడ్, లెమన్ ట్రీ హోటల్ పక్కన ఉన్న సెంట్రల్ రిజర్వేషన్ ఆఫీస్ (జ=ూ) వద్ద నేరుగా సంప్రదించి తమ సీట్లను ముందుగానే బుక్ చేసుకోవాలనిఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్ జనరల్ మేనేజర్ టి ఎస్ వి నారాయణ తెలిపారు. )

# ఇంటింటికి తెలుగుదేశం ప్రతి ఇంటా ఆనందం

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**గజపతినగరం, ఆగస్టు 8,**
ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రతి ఇంటా ఆనందం కలిగిస్తుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం నియోజక వర్గం దత్తిరాజేరు మండలం గొబ్యాం గ్రామంలో శనివారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు గ్రామస్తులు స్వాగతం పలికి స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను మంత్రి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక



ప్రజలకు అందించిన పథకాలు ప్రతి ఇంటికి తెలియజేయడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు కావలసిన సదుపాయాలను, సమస్యలను తెలుసుకోవడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. గత రెండేళ్ల పాలనలో ప్రభు త్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత, అవసరం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, జనసేన నాయకులు మరపు సురేష్, మండల పార్టీ అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు

- రైతుల కళ్ళల్లో ఆనందమే ప్రభుత్వ ధ్యేయం
- అధికారులు సక్రమంగా విధులు నిర్వహించాలి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**గజపతినగరం, ఆగస్టు 8**
రైతన్నల శ్రేయస్సుకోసం రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం నియోజకవర్గం దత్తిరాజేరు మండలం వింధ్యావాసి గ్రామంలో శనివారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో రీ సర్వే పూర్తయిన 309 మంది రైతులకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాసు పుస్తకాలపై మరియు సర్వే రాళ్లపై ఫోటోలు ముద్రించి పంపిణీ చేశారని, దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు అందజేసి రైతన్నలకు అండగా నిలుస్తామని ప్రకటించిన విధంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రీ సర్వే చేసి పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, రీ సర్వే జరిగిన తీరును ప్రజలకు వివరించాలన్నారు. అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరయ్యేటప్పుడు సమగ్ర సమాచారంతో హాజరు కావాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. అధికారులు బాధ్యతారాహిత్యం గా పని చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మనభూమి - మన హక్కు పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎటువంటి అపోహలకు తావు లేకుండా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాలరాజు, బిజెపి నాయకులు రెడ్డి పావని, మండల





పార్టీ అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్)పై విజయవాడలో జిల్లా స్థాయి వర్క్‌షాప్

**విజయవాడ, ఆగస్టు 08, 2026:**
స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) కార్యక్రమం అమలు, గ్రామీణ పారిశుధ్యం, ఘన--ద్రవ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలకు సంబంధించిన జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించారు.ఈ వర్క్‌షాప్‌కు కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాల నుండి డీడీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు మరియు పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్--× నుంచి గ్రేడ్--ఎ వరకు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ ఎం.సుధాకర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, ఘన--ద్రవ వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ కార్యనిర్వహణాధికారి డాక్టర్ జె. అరుణ, కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత, పారిశుధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

## మర్యాదపూర్వకంగా చిట్యాల నూతన ఎస్ఐ కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు:



**చిట్యాల ఆగస్టు 8** చిట్యాల పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ బీరెల్లి వెంకట్‌రెడ్డి నీ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ, జిల్లా నాయకులు ఎరసాని గోపాల్, పెరికే లింగస్వామి మండల అధ్యక్షులు పొలిమేర దశరథ , మండల ప్రధాన కార్యదర్శి జోగు ప్రవీణ్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు నోముల పురుషోత్తం మండల మాజీ అధ్యక్షులు మేడి కృష్ణ , జిట్టా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ భవాని హోటల్ ప్రారంభం

**- శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్థులు**



**రామన్నపేట, ఆగస్టు 8** రామన్నపేట మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ ఎదురుగా మా గ్రామ వాస్తవ్యులు చిప్పలపల్లి స్వామి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భవాని హోటల్ ప్రారంభమైంది. హోటల్ ప్రారంభం సందర్భంగా చిప్పలపల్లి స్వామిని శాలువాతో ఘనంగా సత్కరించి, ముత్యాల సాయిలు, ముత్యాల రమేష్, చిప్పలపల్లి జితేందర్‌లు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ భవాని హోటల్ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ మంచి ఆదరణ పొందాలని, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభమైన హోటల్‌కు స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించాలని, నిర్వాహకులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని చిప్పలపల్లి స్వామికి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం పట్టివేత




**వలిగొండ ఆగస్టు 8** మండల కేంద్రంలోని నరేంద్ర బిన్నీ రైస్ మిల్లు లో శనివారం అక్రమంగా నిల్వ చేసిన 48 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను జిల్లా పౌరసరఫరాల అధికారి బాలమణి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా నిల్వ చేసి ఉంచిన ప్రదీప్ కుమార్ పై స్థానిక పోలీసులకు సమాచారం అందించి అతడిపై కేసు నమోదు చేశామని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే సహించే ప్రసక్తి లేదని పౌరసరపరాల అధికారి బాలమని పేర్కొన్నారు.

## చేర్యాల మాజీ జెడ్పిటిసి సుంకరి సరిత అనారోగ్యంతో మృతి...!

**కుటుంబ సభ్యులను పరామర్శించి...అంతిమక్రియలు**

**అంతిమయాత్రలో ఎమ్మెల్యే పళ్ళ...!!**

**జనగామ/ చేర్యాల/ బచ్చన్నపేట, ఆగస్టు 8**
జనగామ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లా, చేర్యాల మాజీ ఏఎంసి చైర్మన్ సుంకరి మల్లేశం-సతీమణి మాజీ జడ్పీటీసీ సుంకరి సరిత అనారోగ్యంతో శుక్రవారం మరణించిన సంగతి తెలుసుకున్న... జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, శనివారం రోజు వారి స్వగ్రామం ఆకునూరు చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అత్యక్రియలలో పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవాభావం అభినందనీయం

- సిద్ధార్థ మెడికల్ కాలేజీకి రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాల విరాళం
- విద్యార్థులు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్వ విద్యార్థుల సహకారం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ







**విజయవాడ: ఆగస్టు 8,2026.**
సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు తమ మాతృసంస్థపై ఉన్న మమకారంతో విద్యార్థులు, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలను విరాళంగా అందించిన కార్యక్రమానికి శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, తాము విద్యనభ్యసించిన మాతృసంస్థకు పూర్వ విద్యార్థులు తిరిగి సేవలందించడం అభినందనీయమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా వైద్య పరికరాలను విరాళంగా అందించడం ద్వారా పూర్వ విద్యార్థులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారని కొనియాడారు. అత్యాధునిక పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం వల్ల వైద్య సేవలను మరింత ఆధునికీకరించడంతో పాటు, రోగులకు వేగవంతమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా రక్త మార్పిడి సేవల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వల్ల రోగులకు సురక్షితమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు మొత్తం రూ.75 లక్షల విలువైన 15 అత్యాధునిక వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. వీటి ద్వారా ఆసుపత్రిలో వైద్య సేవల సామర్థ్యం మరింత పెరగడంతో పాటు, రోగులకు అవసరమైన సమయంలో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వై. రావులు మాట్లాడుతూ విరాళంగా అందించిన పరికరాల్లో 'స్టైరైల్ కనెక్టింగ్ డివైజ్' అత్యంత ప్రాధాన్యత కలిగినదని వైద్యులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు అవసరమయ్యే కొద్దిపాటి రక్తాన్ని కూడా తక్కువ మోతాదులో, అత్యంత సురక్షితమైన పద్ధతిలో సరఫరా చేసేందుకు ఈ పరికరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి పరికరాలు చాలా తక్కువ ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సిద్ధార్థ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ఈ పరికరం అందుబాటులోకి రావడం వల్ల చిన్నారులతో పాటు అవసరమైన ఇతర రోగులకు కూడా రక్త మార్పిడి సేవలను మరింత సురక్షితంగా అందించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఆధునిక జెల్ టెక్నాలజీ ఆధారిత పరికరాల వినియోగం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మంది రోగులకు రక్త సంబంధిత సేవలు అందించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు. రక్త అనుకూలత పరీక్షలు, రక్త మార్పిడి ప్రక్రియలో ఈ సాంకేతికత కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గత ఆరు నెలల కాలంలో సుమారు 6 వేల మంది రోగులకు రక్తం సరఫరా చేసినట్లు తెలిపారు. ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో భవిష్యత్తులో మరింత వేగంగా, సురక్షితంగా రక్త మార్పిడి సేవలను అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు. పూర్వ విద్యార్థుల సహకారంతో అందుబాటులోకి వచ్చిన ఆధునిక వైద్య పరికరాలు ఆసుపత్రిలోని వైద్య సేవల నాణ్యతను మరింత పెంచేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘునందన్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వై.రావు, పూర్వ విద్యార్థుల సంఘం సెక్రటరీ డాక్టర్ అమన్న, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రంజిత తదితరులు పాల్గొన్నారు.

# రైజ్ రెక్కలతో మహిళల విజయ విహంగం

- విజయవంతంగా నడుస్తున్న పారిశ్రామిక యూనిట్లు
- గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతున్న ప్రత్యేక కేంద్రం
- శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, జాబ్‌మేళాల నిర్వహణ
- 5 వేల మందికి చేరువైన రైజ్ కేంద్రం కార్యకలాపాలు
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దార్శనికత దిశగా అడుగులు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ









**ఎన్‌టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నంతేదీ: ఆగస్టు 08, 2026**
మహిళల్లో దాగిఉన్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రైజ్ కేంద్రం విశేషంగా కృషిచేస్తోందని.. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, మార్కెటింగ్ అవకాశాలను అందిస్తూ రైజ్ కేంద్రం ఒక ప్రత్యేక గ్రామీణ ఇంక్యుబేషన్ సెంటర్‌గా ఎదుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.
శనివారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో జరిగిన సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌పోను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రైజ్ కేంద్రం చేయూతతో ఏర్పాటుచేసిన పారిశ్రామిక యూనిట్ల ఉత్పత్తులతో ఏర్పాటుచేసిన 27 స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికత అయిన ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త మైలురాయిని చేరుకునేందుకు రైజ్ కేంద్రం కీలక ముందడుగా నిలుస్తోందన్నారు. ఈ కేంద్రంలో ప్రతిరోజూ శిక్షణ కార్యక్రమాలతో పాటు ప్రతి శనివారం వర్క్‌షాప్‌లు, ఎప్పటికప్పుడు జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధంగా ఇప్పటికే 30 వర్క్‌షాప్‌లు నిర్వహించామని.. అయిదువేల మంది మహిళలకు చేరువయ్యామని తెలిపారు. వీరిలో ఇప్పటికే చాలామంది పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటుచేసి విజయవంతంగా ముందుకెళ్తున్నారన్నారు.
ఆలోచన నుంచి ఆచరణ వరకు:రైజ్ కేంద్రం ద్వారా మహిళలు తమలోని నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మలుచుకునేలా ప్రోత్సహించడంతో పాటు, చిన్నస్థాయి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన సహకారం అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు. మైక్రో, మినీ ఫుడ్ ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటివాటిలో స్వయం ఉపాధి నుంచి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్న మహిళల విజయాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా రైజ్ కేంద్రం దోహదపడుతోందని అన్నారు. మహిళల ఆర్థిక సాధికారత.. కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. స్థానికంగా లభించే వనరులు, నైపుణ్యాలు, మహిళల సామర్థ్యాలను సద్వినియోగం చేసుకుని విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, బ్రాండింగ్‌పై దృష్టిసారించేలా చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, మార్కెట్ అవకాశాలతో అనుసంధానం కల్పిస్తూ వారి యూనిట్లు స్థిరంగా అభివృద్ధి చెందేలా రైజ్ తోడ్పాటునందిస్తున్నట్లు వివరించారు. సమాజంలో పారిశ్రామికరంగంలో విజయవంతంగా ముందుకెళ్తున్న ఎందరో మహిళలు మార్గదర్శులుగా వ్యవహరిస్తూ పీ4 స్ఫూర్తిని చాటిచెబుతున్నారని, రిసోర్స్ పర్సన్స్‌గా సేవలందిస్తున్నారని వివరించారు. ఏఐ వంటి ఆధునిక సాంకేతికతపైనా:ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికత వినియోగంపైనా శిక్షణ ఇచ్చి, నైపుణ్యాలు అభివృద్ధి చేసి మహిళలు మంచి ఉద్యోగాలు పొందడం రైజ్ కేంద్రం విజయానికి ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ), ఎఫ్ఎస్-ఎస్ఏఐ సర్టిఫికేషన్ తదితరాలపైనా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఒక నైపుణ్యం ఉండాలి.. ఆ నైపుణ్యం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైజ్ కేంద్రానికి నీతి ఆయోగ్ కూడా మద్దతిస్తోందన్నారు. స్థానిక శాసనసభ్యులు, ఎంపీ కూడా ఈ కేంద్రానికి చేయూతనందిస్తున్నారని.. డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖ సమన్వయంతో ఈ కేంద్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్హతలతో సంబంధం లేకుండా ఔత్సాహిక మహిళలు ఎవరైనా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీపీఎం ఎ.శ్రీనివాసరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని పాల్గొన్నారు.

# వామప్ మ్యాచ్‌లో పోరాడుతోన్న భారత్



శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా జరుగుతున్న వామప్ మ్యాచ్‌లో భారత్ పోరాడుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 90 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగులు చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. భారత్ ఇంకా శ్రీలంక కంటే 6 పరుగుల వెనుకంజలో ఉంది. రెండో రోజు ఆటలో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. విశ్వ ఫెర్నాండో వేసిన తొలి ఓవర్ రెండో బంతికే యశస్వి జైస్వాల్(0).. దిలుమ్ సుదీర్‌కు క్యాచ్ ఇచ్చి సిల్వర్ డక్‌గా వెనుదిరిగాడు. వైడ్‌బాల్‌ను వెంటాడి మరీ మూల్యం చెల్లించుకున్నాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్‌తో పాటు, దేవదత్ పడిక్కల్ ఆచితూచి ఆడి రెండో వికెట్‌కు 96 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీకి చేరువైన కేఎల్ రాహుల్(40)ను నువాంత క్లీన్ బౌల్డ్ చేశాడు.రవీంద్ర జడేజా సాయంతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన దేవదత్ పడిక్కల్ 121 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఆ మరుసటి బంతికే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దాంతో క్రీజులోకి రిషభ్ పంత్ వచ్చాడు. కానీ అతను ఐదు బంతుల్లో 2 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్ కూడా ఆ కాసేపటికే క్యాచ్ ఔటయ్యాడు. ఈ ఇద్దరినీ స్పిన్నర్ రమేష్ మెండీస్ పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 174 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జడేజా, మానవ్ సుతార్ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఆరో వికెట్‌కు 76 పరుగులు జోడించారు. హాఫ్ సెంచరీ అనంతరం రవీంద్ర జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. కుల్దీప్ యాదవ్(1) గాయంతో తప్పుకున్నాడు. మహమ్మద్ సిరాజ్(1) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. సరాన్ష్ జైన్(22) పరుగుల తర్వాత రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగ్గా.. దేవదత్ పడిక్కల్ తిరిగిన బ్యాటింగ్‌కు వచ్చాడు. గుర్నూర్ బ్రార్‌తో కలిసి అతను రెండో రోజు ఆటను ముగించాడు.

# టీమిండియాకు గాయాల బెడద



శ్రీలంక పర్యటనలో ఉన్న టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి గాయాలతో ఈ పర్యటనకు దూరం కాగా.. జాగా ఈ జాబితాలో సాయి సుదర్శన్ చేరాడు. కాలి బొటన వేలి గాయంతో ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంక-ఏతో జరిగిన సిరీస్‌లో సాయి సుదర్శన్ కాలి వేలికి గాయమైంది. అయినా శ్రీలకంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సాయి సుదర్శన్‌ను ఎంపిక చేసిన సెలెక్టర్లు.. ఫిట్‌నెస్ నిరూపించుకుంటే సిరీస్‌లో కొనసాగుతాడని తెలిపారు. అయితే తాజాగా నిర్వహించిన వైద్య పరీక్షల్లో సాయి సుదర్శన్ గాయం తగ్గలేదని తేలింది. దాంతో అతను ఈ సిరీస్ మొత్తానికి దూరం కావాల్సి వచ్చింది. అయితే సాయి సుదర్శన్ దూరమవ్వడంపై బీసీసీఐ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఆ సమయంలోనే అతనికి రిప్లేస్‌మెంట్‌గా మరో ఆటగాడిని ఎంపిక చేయవచ్చు. సాయి సుదర్శన్ స్థానంలో తెలుగు తేజం షేక్ రషీద్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన షేక్ రషీద్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మెరుగైన రికార్డ్ ఉంది. ముఖ్యంగా టాపార్డర్ బ్యాటర్‌గా అతని రికార్డ్స్ మెరుగ్గా ఉన్నాయి. ఇప్పటి వరకు 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన షేక్ రషీద్ 46.64 సగటుతో 1959 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలతో పాటు 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇటీవల శ్రీలంక-ఏ జరిగిన అనధికారిక టెస్ట్ సిరీస్‌లోనూ షేక్ రషీద్ మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 63, 20, 45 పరుగులతో రాణించాడు. అయితే షేక్ రషీద్‌కు సర్ఫరాజ్ ఖాన్‌తో పోటీ నెలకొంది. అయితే ఐపీఎల్ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ ఎలాంటి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడలేదు. సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తే సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం లభిస్తుంది. సెలెక్టర్లు సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు షేక్ రషీద్ పేర్లను సాయి సుదర్శన్‌కు రిప్లేస్‌మెంట్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రుతురాజ్ గైక్వాడ్ కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.



# ట్రావిస్ హెడ్‌కు అలన్ బోర్డర్ మెడల్

**● వరుసగా రెండో ఏడాది హెడ్ కైవసం**

ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్‌కు ప్రతిష్టాత్మక అవార్డ్ వరించింది. ఆస్ట్రేలియా అత్యున్నత పరుస్కారమైన అలన్ బోర్డర్ మెడల్‌ను వరుసగా రెండో ఏడాది కూడా ట్రావిస్ హెడ్ కైవసం చేసుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డుల కార్యక్రమంలో దిగ్గజ కెప్టెన్ అలన్ బోర్డర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ఈ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు అందుకున్నాడు. దాంతో వరుసగా రెండో ఏడాది అలెన్ బోర్డర్ మెడల్ అందుకున్న ఐదో ఆసీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాళ్లు అయిన రికీ పాంటింగ్, మైఖేల్ క్లార్క్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ సరసన చేరాడు.ఈ ప్రతిష్టాత్మక అవార్డు కోసం జరిగిన ఓటింగ్‌లో ట్రావిస్ హెడ్ కేవలం ఒక్క ఓటు తేడాతో గెలుపొందడం గమనార్హం. తన సహచర ఆటగాడు, ఆస్ట్రేలియా వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ 152 ఓట్లతో రెండో స్థానంలో నిలిచి తృటిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును కోల్పోయాడు. ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ 150 ఓట్లతో మూడో స్థానంలో నిలిచాడు. 2025 జనవరి 29 నుంచి 2026 జనవరి 8 వరకు ఉన్న ఓటింగ్ వ్యవధిలో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు.గతేడాది ఆస్ట్రేలియా తరఫున మూడు ఫార్మాట్లలో 30 మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్.. 1,437 పరుగులు సాధించి ఆసీస్ తరఫున టాప్ రన్ స్కోరర్‌గా నిలిచాడు. ముఖ్యంగా యాషెస్ సిరీస్‌లో మూడు సెంచరీలతో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇదే కార్యక్రమంలో షేన్ వాట్సన్ టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ స్టార్క్, వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా మిచెల్ మార్ష్, టీ20 ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా టిమ్ డేవిడ్ అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ట్రావిస్ హెడ్.. అలన్ బోర్డర్ సమక్షంలో వరుసగా రెండోసారి ఈ మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పాడు. ఇది తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. అప్‌కమింగ్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్‌లపైనే తన పూర్తి దృష్టి ఉందని స్పష్టం చేశాడు.

# లియోనల్ మెస్సీ హత్యకు కుట్ర..



ఇటీవల ముగిసిన ఫిఫా ప్రపంచకప్ 2026 సందర్భంగా అర్జెంటీనా స్టార్, ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సీ హ్యతకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఈ అర్జెంటీనా దిగ్గజాన్ని లక్ష్యంగా చేసుకొని టెర్రర్ అటాక్ ప్లాన్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొనడం తీవ్ర చర్చనీయాంశమైంది. లియోనెల్ మెస్సీని హత్య చేయాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని స్పానిష్ న్యూస్ పేపర్ కథనం ప్రచురించింది. ఇందుకు సంబంధించిన పక్కా సమాచారం అమెరికా పోలీసుల వద్ద ఉందని పేర్కొంది. అయితే ఈ ప్రయత్నాలను అమెరికా ఎఫ్‌బీఐ, అంతర్జాతీయ పోలీస్ సహకార విభాగం నేతృత్వంలోని సెక్యూరిటీ నెట్‌వర్క్ సమర్ధవంతంగా ఎదుర్కొన్నాయని ఆ కథనంలో తెలిపింది. ఆత్మహుతి దాడితో మెస్సిని చంపాలని ఉగ్రమూకలు ప్రయత్నించాయని వెల్లడించింది. మెస్సి హ్యతకు సంబంధించి ఓ దుండగుడు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ పెట్టినట్లు కూడా ఆ కథనంలో పేర్కొన్నారు. 'నా శరీరానికి నాలుగు బాంబులు పెట్టుకొని మెస్సీని పేల్చేసేందుకు అట్లాంటా స్టేడియానికి వెళ్తున్నా'అని నిందితుడు పోస్ట్ పెట్టి తొలిగించినట్లు సమచారం. ఈ పోస్ట్‌తో అప్రమత్తమైన భద్రతా అధికారులు ఉన్నత స్థాయిలో సమీక్షించి కఠిన చర్యలు తీసుకున్నట్లు స్పానిష్ పత్రిక వెల్లడించింది. డాలస్ ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన ఓ ఫోన్ కాల్‌ను కూడా అధికారులు పరిశీలించినట్లు తెలుస్తోంది. ఇంట్లో తయారు చేసిన బాంబులతోపాటు ఏఆర్-15 తుపాకీతో స్టేడియానికి వెళ్తున్నట్లు ఆ అనుమానితుడు పేర్కొన్నాడని ఆ కథనంలో రాసుకొచ్చారు. మెస్సితో పాటు ఇతర క్రీడాకారులు, పోలీస్ అధికారులను కూడా లక్ష్యంగా చేసుకున్నారని భద్రతా సిబ్బంది గుర్తించారు. లియోనెల్ మెస్సీతో పాటు క్రిస్టియానో రొనాల్డో కూడా వారి జాబితాలో ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. పోర్చుగల్ ఫుట్‌బాల్ టీమ్ బస ఎక్కడని ఆరా తీసినట్లు కూడా పోలీసుల దృష్టికి వచ్చింది. దాంతో అప్పటి నుంచి భద్రతపరంగా అధికారులు అప్రమత్తంగా ఉన్నట్లు తెలుస్తోంది. చివరికి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఫిఫా ప్రపంచకప్ ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫిఫా ప్రపంచకప్‌లో స్పెయిన్ విజేతగా నిలవగా.. అర్జెంటీనా రన్నరప్‌తో సరిపెట్టుకున్న సంగతి తెలిసిందే.



# సాయి సుదర్శన్ అవుట్

బెంగళూరు : శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు ముందు భారత్‌కు మరో ఎదురుదెబ్బ. టాప్ ఆర్డర్ బ్యాటర్ సాయి సుదర్శన్ గాయంతో టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. భారత్-ఏ తరఫున శ్రీలంకలో రెండు సెంచరీలు సాధించిన సాయి సుదర్శన్ ఆ టూర్‌లో కాలు బొటనవేలు గాయానికి గురయ్యాడు. తొలి టెస్టుకు అందుబాటులో ఉంటాడని భావించిన సెలక్షన్ కమిటీ అతడిని జట్టులోకి తీసుకుంది. సాయి సుదర్శన్ ఆశించిన సమయంలో కోలుకోలేదు. దీంతో శ్రీలంకతో టెస్టు సిరీస్‌లో ఆడటం లేదని బీసీసీఐ తెలిపింది. సాయి సుదర్శన్ స్థానంలో మరో ఆటగాడిని ఎంపిక చేయాల్సి ఉంది.

# ఫైనల్‌కు అస్మిత చాలిహా

న్యూఢిల్లీ : కొరియా మాస్టర్స్ సూపర్ 300 టోర్నమెంట్‌లో అస్మిత చాలిహ ఫైనల్లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో సహచర షట్లర్ రక్షిత శ్రీ రామ్‌రాజ్‌పై 21-13, 16-21, 21-13తో అస్మిత చాలిహ మూడు గేముల మ్యాచ్‌లో విజయం సాధించింది. రెండో గేమ్‌లో ఓడిన అస్మిత నిర్ణయాత్మక గేమ్‌లో పుంజుకుంది. నేడు మహిళల సింగిల్స్ ఫైనల్లో చైనా షట్లర్ హన్‌తో అస్మిత చాలిహ పోటీపడనుంది.



ఆదివారం,
ఆగస్టు 09, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక





# బిడ్డ కోసం సమంత సన్నద్ధత..

## ఆ పుస్తకం చదువుతూ పోస్ట్!

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన గర్భధారణ సమయాన్ని ఆస్వాదిస్తున్నారు. తన భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి తొలి బిడ్డకు స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్న ఆమె, మాతృత్వానికి సంబంధించిన సన్నాహాలను ప్రారంభించారు. ఈ క్రమంలో తాను చదువుతున్న ఓ పుస్తకం తాలూకు ఫొటోను శనివారం అభిమానులతో పంచుకున్నారు.
'ఆగస్ట్ ఎనర్జీ' అనే క్యాప్షన్‌తో సమంత ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేశారు. అందులో ఆమె సోఫాలో విశ్రాంతి తీసుకుంటూ 'ఇనా మేస్ గైడ్ టు చైల్డ్‌బర్త్' అనే పుస్తకాన్ని చదువుతూ కనిపించారు. కాబోయే తల్లిదండ్రులకు ప్రసవానికి సంబంధించిన వివిధ అంశాలపై ఈ పుస్తకం అవగాహన కల్పిస్తుంది. ఈ పోస్టులో జిమ్ సెల్ఫీలతో పాటు తన భర్త పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన మధుర క్షణాలను కూడా ఆమె పంచుకున్నారు.గత జూన్ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన 'మా ఇంటి బంగారం' సక్సెస్ మీట్‌లో సమంత తన గర్భధారణ విషయాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. "ఈ సినిమా తర్వాత నా ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా చిన్న విరామం తీసుకుంటాను. మెటర్నిటీ లీవ్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత మళ్లీ నా అభిమానుల కోసం మరో సినిమాతో తిరిగి వస్తాను" అని ఆమె స్పష్టం చేశారు. గతేడాది డిసెంబర్ 2025లో కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో రాజ్ నిడిమోరును సమంత వివాహం చేసుకున్నారు.


# 12న ఇరుముడి ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 12న విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది.ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణెలిష్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. సినిమా థియేట్రికల్ రైట్స్‌కు అనుగుణంగా చూస్తే ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తే బ్రేక్ ఈవెన్ దిశగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా 'కొరియన్ కనకరాజు' మంచి జోరు చూపించింది. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి 2.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం వెల్లడించింది. తొలి రోజు వసూళ్లతో పాటు సినిమాకు వస్తున్న మౌత్ టాక్ కూడా పాజిటివ్‌గా ఉండటం మేకర్స్‌కు మరింత కలిసొచ్చే అంశంగా మారింది.






## చిక్ కేఫ్ స్టైల్‌లో పూజా హెగ్డే గ్లామర్ షో.. యెల్లో డ్రెస్ హైలైట్!

బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. విదేశీ వీధుల్లో, ఒక వినూత్నమైన కేఫే బ్యాక్‌డ్రాప్‌లో దిగిన ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పసుపు రంగు బాడీకాన్ డ్రెస్‌లో తన స్టైలిష్ లుక్స్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్నారు. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ షేర్ చేసిన ఈ గ్లామరస్ పిక్స్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫొటోషూట్ విశేషాలు మీకోసం.బుడాపెస్ట్ కేఫేలో చిక్ అండ్ గ్లామరస్ లుక్: ప్రస్తుతం వెకేషన్ మూడ్‌లో ఉన్న పూజా హెగ్డే, బుడాపెస్ట్‌లోని ఒక వినూత్నమైన కేఫేలో ఈ సరదా ఫొటోషూట్ చేశారు. గోడల నిండా చేతిరాత నోట్లు, నేలపై ఎండుగడ్డి చల్లి ఉన్న క్రియేటివ్ కేఫేలో ఒక కలప స్టూల్‌పై కూర్చుని ఆమె క్యూట్‌గా ఫోజులిచ్చారు. "పుట్ ద పెస్ట్ ఇన్ బుడాపెస్ట్" అని తన ఫొటోలకు ఇచ్చిన సరదా క్యాప్షన్ నెటిజన్లను భలే ఆకట్టుకుంటోంది. యెల్లో అవుట్‌ఫిట్ అట్రాక్షన్: ఈ ఫొటోషూట్‌లో పూజా హెగ్డే ధరించిన యెల్లో కలర్ ఫిట్టెడ్ మినీ డ్రెస్ ఆమె అందాన్ని మరింత పెంచింది. డీప్ వి-నెక్‌లైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు తోడు ఓవర్ సైజ్డ్ క్రీమ్ షేడ్ సన్ గ్లాసెస్, కలర్‌ఫుల్ ప్యాటర్న్డ్ వేస్ట్ బ్యాగ్ మరియు హైహీల్డ్ మెటాలిక్ ప్లాట్‌ఫార్మ్ శాండల్స్‌ను మ్యాచ్ చేశారు. ఇక తన పక్కనే కలర్‌ఫుల్ బ్యాగ్ ఉంచి, ఒక చేతితో జుట్టును సరిచేసుకుంటూ ఆమె ఇచ్చిన క్యూట్ స్మైల్ నెటిజన్లను ఫిదా చేస్తోంది. తొలి అడుగు నుంచి సౌత్, నార్త్ పాన్ ఇండియా రేంజ్: 'ముగమూడి' అనే తమిళ సూపర్ హీరో చిత్రంతో వెండితెరకు పరిచయమైన పూజా, తెలుగులో 'ఒక లైలా కోసం', 'ముకుంద' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.


# రామాయణ తొలుత విదేశాల్లో విడుదల



రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బ్జడెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.

# 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో చేరిన ది ఒడిస్సీ

హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ.9,500 కోట్లకు పైగా) అడుగుపెట్టింది క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్' (1.008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ.2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన చైనాలో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. చైనా వ్యాప్తంగా దాదాపు 800 ఐమాక్స్ స్క్రీన్లతో పాటు వేలాది సాధారణ స్క్రీన్లలో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com